
andhrajyothy.com
ఆంధ్రజ్యోతి
మంగళవారం ఉష్ణోగ్రత గరిష్ఠం 32.5 కనిష్ఠం 20.7
కామారెడ్డి
జిల్లా వార్తలు
5
బుధవారం 23 అక్టోబరు 2024



కొనుగోళ్లు ఏవీ?



అకాల వర్షాలతో కొనుగోలు కేంద్రాల్లో తడిసిన ధాన్యం

- జిల్లాలో తెరుచుకున్న కేంద్రాలు.. మొదలుకాని కొనుగోళ్లు
- కొనుగోళ్లపై ప్రభుత్వం నుంచి స్పష్టమైన ఆదేశాలు కరువు
- కేంద్రాలకు కుప్పలు తెప్పలుగా ధాన్యం రాశులు
- అకాల వర్షాలకు కేంద్రాల్లో తడుస్తున్న ధాన్యం
- ధాన్యాన్ని తడవకుండా కాపాడుకునేందుకు రైతుల తంటాలు
- తాజాగా నాగిరెడ్డిపేటలో కేంద్రం వద్ద పిడుగుపడి రైతు మృతి
- జిల్లా వ్యాప్తంగా 394 కేంద్రాలు ప్రారంభం

కామారెడ్డి, అక్టోబరు 22(ఆంధ్రజ్యోతి): జిల్లాలో వానాకాలం ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభమై పక్షం రోజులు అవుతున్నా గింజ ధాన్యం కూడా కొనుగోళ్లు జరగలేదు. ఓ వైపు రైతులు కోతలు ప్రారంభించి ధాన్యాన్ని కేంద్రాలకు తరలిస్తున్నారు. కేంద్రాల్లో కుప్పలు తెప్పలుగా ధాన్యం రాశులను రైతులు పోసి ఉన్నప్పటికీ కొనుగోళ్లు మాత్రం ప్రారంభం కావడం లేదు. ప్రభుత్వం నుంచి ధాన్యం కొనుగోళ్లపై స్పష్టమైన ఆదేశాలు రాకపోవడంతో కొనుగోళ్లు జరపడం లేదని సంబంధిత శాఖ అధికారులు చెబుతున్నారు. మరోవైపు అకాల వర్షాలు కురుస్తుండడంతో కేంద్రాల్లోని ధాన్యం తడిసి ముద్దవుతోంది. వర్షం నుంచి ధాన్యాన్ని కాపాడుకునేందుకు రైతులు నానా తంటాలు పడుతున్నారు. గత మూడు రోజులుగా జిల్లాలో అకాల వర్షాలు కురుస్తుండడంతో రైతులు ఆగమవుతున్నారు. తాజాగా నాగిరెడ్డిపేట మండలంలో కొనుగోలు కేంద్రం వద్ద పిడుగుపడి రైతు మృతిచెందారు. కొనుగోళ్లు వెంటనే చేపట్టాలని రైతుల నుంచి డిమాండ్ వస్తోంది.

మొదలుకాని కొనుగోళ్లు

జిల్లాలో ధాన్యం కొనుగోళ్లకు అధికార యంత్రాంగం పూర్తి ఏర్పాట్లు చేసింది. ఇప్పటికే జిల్లా వ్యాప్తంగా 394 కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. కానీ ఏ ఒక్క కొనుగోలు కేంద్రంలోనూ ధాన్యం కొనుగోళ్లు జరగలేదు. ప్రభుత్వం స్పష్టమైన ఆదేశాలు ఇవ్వకపోవడంతో యంత్రాంగం సైతం కొనుగోళ్లు చేపట్టడం లేదు. ఈ వానాకాలం సీజన్‌లో జిల్లా వ్యాప్తంగా 422 కేంద్రాలను ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. ఇప్పటికే ఆయా గ్రామాల్లో కేంద్రాలను ప్రారంభించారు. ఈ సీజన్‌లో దొడ్డు, సన్నరకం ధాన్యాన్ని వేర్వేరుగా కొనుగోలు చేయాలని నిర్ణయించారు. ఇందులో దొడ్డు రకం 359 కేంద్రాలు కాగా సన్న రకానికి 63 కేంద్రాలను ఏర్పా టు చేయనున్నారు. కేంద్రాలు ప్రారంభమైనప్పటికీ కొనుగోలు జరగకపోవడంతో రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

అకాల వర్షాలకు తడుస్తున్న ధాన్యం

జిల్లాలో గత మూడు రోజులుగా అకాల వర్షాలు కురుస్తున్నాయి. రైతులు ఇప్పుడిప్పుడే వరి కోతలను ప్రారంభించారు. పంట పొలాల్లోనే ధాన్యం రాశులు ఉండగా కేంద్రాల్లోనూ కుప్పలు తెప్పలుగా ధాన్యం ఉంది. ఈ సందర్భంలో అకాల వర్షాలు కురుస్తుండడంతో పంటను కాపాడుకునేందుకు రైతులు తంటాలు పడుతున్నారు. జిల్లాలోని నాగిరెడ్డిపేట, లింగంపేట, ఎల్లారెడ్డి, తాడ్వాయి, కామారెడ్డి, దోమకొండ, సదాశివనగర్, బాన్సువాడ, నస్రూల్లాబాద్‌లో అకాల వర్షాలు కురువడంతో క్వింటాళ్ల కొద్ది ధాన్యం తడిసిపోయింది. ఒక్కసారిగా వర్షం రావడంతో వరద తాకిడికి ధాన్యం కొట్టుకుపోయిన పరిస్థితులు ఉన్నాయి. కొనుగోలు కేంద్రంలో తేమ శాతంపై రైతులు ధాన్యాన్ని ఆరబెట్టగా అకాల వర్షాలతో ధాన్యం తడిసిపోతుంది.

ఆందోళన చెందుతున్న రైతులు

జిల్లాలో వాతావరణం ఉన్నట్టుండి

(మిగతా 8వ పేజీలో)



ఎల్లారెడ్డిలో కొనుగోలు కేంద్రాల వద్ద తడిసిన ధాన్యం

కేంద్రాలు ప్రారంభించాం.. కొనుగోళ్లు చేపడతాం!

- కొనుగోళ్లపై ప్రభుత్వం ఆదేశాలు జారీ చేయాల్సి ఉంది
- జిల్లా వ్యాప్తంగా 394 కేంద్రాలను ప్రారంభించాం
- ఈ సీజన్‌లో సన్నాలు, దొడ్డు రకం వేర్వేరుగా కొనుగోలు చేయనున్నాం
- 63 సన్నాలకు ప్రత్యేక కొనుగోలు కేంద్రాలు
- జిల్లాలో 6 లక్షల మెట్రిక్ టన్నుల కొనుగోళ్ల లక్ష్యం
- కేంద్రాల్లో అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నాం
- 46 లక్షల గన్నీ బ్యాగులు సిద్ధంగా ఉన్నాయి
- 'ఆంధ్రజ్యోతి' ఇంటర్వ్యూలో సివిల్ సప్లయ్ డీఎం రాజేందర్

ఇంటర్వ్యూ



సివిల్ సప్లయ్ డీఎం రాజేందర్

కామారెడ్డి, అక్టోబరు 22(ఆంధ్రజ్యోతి): జిల్లాలో ధాన్యం కొనుగోళ్లపై ఇప్పటికే ప్రణాళికను సిద్ధం చేశాం. కేంద్రాలు సైతం ప్రారంభిస్తున్నాం. ప్రభుత్వం ఆదేశాలు జారీ చేస్తే ధాన్యం కొనుగోళ్లు చేపట్టనున్నామని జిల్లా సివిల్ సప్లయ్ డీఎం రాజేందర్ అన్నారు. మంగళవారం 'ఆంధ్రజ్యోతి' ఇంటర్వ్యూలో డీఎం కొనుగోళ్లపై పలు అంశాలను వెల్లడించారు. ఈ సీజన్‌లో కొనుగోళ్లలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పకడ్బంది ప్రణాళికను రూపొందించాం. ఇప్పటికే ఆయా గ్రామాల్లో కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి రైతులకు సౌకర్యాలు కల్పిస్తున్నాం.

ఆంధ్రజ్యోతి: జిల్లాలో వరి ధాన్యం కొనుగోళ్ల లక్ష్యం ఎంత?

డీఎం : జిల్లా వ్యాప్తంగా వర్షాకాలం సీజన్‌లో 6 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. ఇందులో దొడ్డు రకం 4 లక్షల మెట్రిక్ టన్నులు, సన్న రకం 2లక్షల మెట్రిక్ టన్నులు కొనుగోలు చేసేందుకు ప్రణాళికను రూపొందించాం.

ఆంధ్రజ్యోతి: ఎన్ని కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయనున్నారు?

డీఎం: జిల్లాలో 422 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయనున్నాం. ఇందులో దొడ్డు రకం కేంద్రాలు 359, సన్న రకం ధాన్యం కొనుగోళ్లకు 63 ప్రత్యేక కేంద్రాలను ఏర్పాటు చేయనున్నాం.

ఆంధ్రజ్యోతి: సన్న ధాన్యానికి బోనస్ ఇవ్వనున్నారా?

డీఎం: రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు సన్న ధాన్యానికి రూ.500ల బోనస్ ఇవ్వనుంది. ఇందుకు సన్న ధాన్యం కొనుగోళ్లకు ప్రత్యేక కేంద్రాలను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఇందుకోసం జిల్లాలో 63 కేంద్రాలను ఏర్పాటు చేయనున్నాం. మద్దతు ధరతో పాటు బోనస్‌గా రూ.500లు సన్నాలకు ఇవ్వనున్నారు.

(మిగతా 8వ పేజీలో)

యథేచ్ఛగా చెట్ల నరికివేత

- జాతీయ రహదారి పక్కన ఏపుగా పెరిగిన చెట్ల నరికివేత
- పట్టీ పట్టనట్లుగా వ్యవహరిస్తున్న ఫారెస్ట్ అధికారులు
- చెట్లు నరికిన వారిపై చర్యలు తప్పవు: అటవీశాఖ సెక్షన్ అధికారి ప్రమీల

7



బస్వాపూర్ సమీపంలో చెట్లు నరికివేసిన దృశ్యం

రైతుకు ఎంత కష్టం

- వర్షాలకు తడిసిపోతున్న ధాన్యం
- చేతికి వచ్చిన పంట కోయబోతే కొరివి.. అమ్మబోతే అడవి
- తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని రైతుల వేడుకోలు

7



కొనుగోలు కేంద్రంలో తడిసిన ధాన్యం



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్

రహదారులపై ప్రమాదాలను నివారించాలి

కామారెడ్డి టౌన్, అక్టోబరు 22(ఆంధ్రజ్యోతి): జాతీయ రహదారులపై జరిగే ప్రమాదాలను నివారించే చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ అన్నారు. మంగళవారం కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో రోడ్ సేఫ్టీ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని జాతీయ రహదారులు 44,161లపై జరుగుతున్న ప్రమాదాల నివారణకు తక్షణ చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. టెక్రియాలు, పొందుర్తి, భిక్కనూర్ గ్రామాల వద్ద ప్రమాదాల సూచికలు ఏర్పాటు చేయాలని, స్టిక్కర్లు అంటించాలని తెలిపారు. అదేవిధంగా జంక్షన్‌ల వద్ద లైటింగ్ ఏర్పాటు చేయాలని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో అనధికారికంగా వాహనాలు రోడ్డుపై పార్కింగ్ చేస్తే ఫైన్ విధించాలన్నారు. మండల స్థాయిలో పాఠశాల విద్యార్థులతో రోడ్డు భద్రతలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. రోడ్లు భవనాలశాఖ, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ శాఖలు నివేదికలు సమర్పించాలని తెలిపారు. అవసరమైన బ్లాక్ స్పాట్ ప్రాంతాల్లో సూచికలను ఏర్పాటు చేయాలని తెలిపారు. పాఠశాలలు, కళాశాలలు ప్రాంతాల్లో జీబ్రా సూచికలను ఏర్పాటు చేయాలని తెలిపారు. రోడ్డు ప్రమాదాలను అన్ని శాఖల సహకారంతో అరికట్టాలని తెలిపారు. బ్లడ్ బ్యాంకులలో అవసరమైన రక్తం అందుబాటులో ఉంచాలని, రక్తదాన శిబిరాలు నిర్వహించాలని సూచించారు. గుర్తించిన స్టాప్‌లో ఆర్టీసీ బస్సులను నిలిపేవిధంగా చూడాలని ఆర్టీసీ డిపో మేనేజర్‌ను ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు ఎస్పీ నరసింహారెడ్డి, రోడ్లు భవనాలు శాఖ ఈఈ రఘుశంకర్, డీఎస్పీ నాగేశ్వర్ రావు, జిల్లా విద్యాశాఖాధికారి రాజు, జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాస్ రావు, ఆర్టీఓ శ్రీనివాస్‌రెడ్డి, జిల్లా వైద్యాధికారి డాక్టర్ చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

ఆసుపత్రులను తనిఖీ చేసి రిజిస్ట్రేషన్ కోసం అనుమతులు సిఫారసు చేయాలి

ఆసుపత్రులను తనిఖీ చేసి రిజిస్ట్రేషన్ కోసం అనుమతులకు సిఫారస్ చేయాలని కలెక్టర్, జిల్లా రిజిస్ట్రేషన్ అథారిటీ కమిటీ చైర్మన్ ఆశీష్ సాంగ్వాన్ అన్నారు. మంగళవారం కలెక్టరేట్‌లోని మినీ సమవేశ మందిరంలో జిల్లా రిజిస్ట్రేషన్ అథారిటి కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆసుపత్రుల రిజిస్ట్రేషన్ కోసం వచ్చే ప్రతిపాదనలను సంబంధిత అధికారులు చట్టం ప్రకారం పరిశీలించి సిఫారస్ చేయాలని అన్నారు. జిల్లాలో ఇప్పటి వరకు 127 ఆసుపత్రుల రిజిస్ట్రేషన్ అయ్యాయన్నారు. ప్రస్తుత సమావేశంలో 19 ప్రతిపాదనలు రాగా 17 ఆసుపత్రులకు అనుమతులు ఇచ్చుటకు అంగీకరించినట్లు తెలిపారు. జిల్లాలో ప్రైవేట్, ప్రభుత్వ ఆసుపత్రులు, ల్యాబ్‌లు జిల్లా రిజిస్ట్రేషన్ అథారిటీ అనుమతితో రిజిస్ట్రేషన్ చేయాలని సూచించారు. జిల్లాకమిటీ ప్రతీ నెలకు ఒకసారి సమావేశం ఏర్పాటు చేయాలని డీఎంహెచ్‌ఓని ఆదేశించారు. జిల్లాలో రిజిస్ట్రేషన్ కాని ఆసుపత్రులను తనిఖీ చేసి నోటీసులు జారీ చేయడంతో పాటు ఫైన్ విధించాలని అన్నారు. రిజిస్టర్ అయిన ఆసుపత్రుల డాక్టర్‌లు మారితే జారీ చేయడంతో పాటు ఫైన్ విధించాలని అన్నారు. రిజిస్టర్ అయిన ఆసుపత్రుల డాక్టర్లు మారితే వెంటనే అట్టి సమాచారాన్ని జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారికి తెలియజేయాలని తెలిపారు. గుర్తింపు పొందిన ఆసుపత్రుల్లో వైద్యుల పేర్లు వివరాలు తెలిపే బోర్డు ఏర్పాటు చేయాలని, చికిత్సకు చెల్లించు టారిఫ్ వివరాల బోర్డు ఏర్పాటు చేయాలని, ఫైర్ సెఫ్టీ, బయోవేస్ట్ తదితర వాటిని పరిశీలించాలని తెలిపారు. తనిఖీ కోసం వచ్చే అధికారులకు సహకరించాలని, ప్రతీనెల రిపోర్టు అందజేయాలని తెలిపారు. ఈ సమావేశంలో ఎస్పీ సింధూశర్మ, అదనపు కలెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి చంద్రశేఖర్, ఇండియన్ మెడికల్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎంపీ. రమణ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు పేట్‌సంగెం క్రీడాకారిణి



సుచరిత

గాంధారి,అక్టోబరు 22(ఆంధ్రజ్యోతి): రాష్ట్రస్థాయి అండర్ 17 కబడ్డి పోటిలకు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పేట్‌సంగెంకు చెందిన సుచరిత ఎంపిక అయినట్లు పాఠశాలప్రధానోపాధ్యాయుడు కుమార స్వామి తెలిపారు. ఈనెల 20న నిజామాబాద్ జిల్లా స్థాయిలో జరిగిన ఉమ్మడి జిల్లా కబడ్డి పోటిల్లో కామారెడ్డి జిల్లా నుండి పోటిపడిన రాష్ట్రస్థాయి పోటిలకు ఎంపికయ్యారని తెలిపారు. వచ్చేనెల 3 నుండి 6 వరకు మహబూబ్‌నగర్‌లో జరిగే పోటిలకు నిజామాబాద్ జిల్లా కేంద్రంకు ప్రాతినిధ్యం వహిస్తారని వ్యాయమ ఉపాధ్యాయుడు లక్ష్మన్‌రాథోడ్‌తెలిపారు. పాఠశాలకు చెందిన విద్యార్థిని రాష్ట్రస్థాయికి ఎంపిక అవడం పట్ల పాఠశాల ఉపాధ్యాయ బృందం, గ్రామస్తులు అభినందించారు.

అడవి బిడ్డల హక్కుల కోసం పిడికిలెత్తిన వీరుడు కుమరం భీం

ప్రభుత్వ సలహాదారు పోచారం

బాన్సువాడ, అక్టోబరు 22 (ఆంధ్రజ్యోతి): అడవి బిడ్డల హక్కుల కోసం పిడికిలెత్తిన వీరుడు, నిజాం గుండెల్లో భయం పుట్టించిన సాయుధ విప్లవకారుడు కుమరం భీం అని ప్రభుత్వ సలహాదారు పోచారం శ్రీనివాస్‌రెడ్డి, ఆగ్రోస్ చైర్మన్ కాసుల బాల్‌రాజ్ అన్నారు. బాన్సువాడ మండలం హన్మాజీపేటలో కుమరం భీం వర్ధంతి సందర్భంగా ఏర్పాటు చేసిన కుమరం భీం విగ్రహాన్ని ప్రభుత్వ సలహాదారు పోచారం, ఆగ్రో చైర్మన్ కాసుల బాల్‌రాజ్‌లు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జల్ జంగిల్ జమీన్ అంటూ నినదించిన ధీరుడు, ఆదివాసీల జీవితాల్లో వెలుగులు నింపడానికి ప్రాణత్యాగం చేసిన గిరిజన నాయకుడు కుమరం భీం అని అన్నారు. ఆదివాసులు ఆయన బాటలో నడవాలని ఆయన ఆకాంక్షించారు.



హన్మాజీపేట్‌లో కుమరం భీం విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న పోచారం శ్రీనివాస్‌రెడ్డి, కాసుల బాలరాజు

రైతులు ధాన్యాన్ని దళారులకు అమ్మి మోసపోవద్దు

రైతులు పండించిన ధాన్యాన్ని దళారులను నమ్మి మోసపోవద్దని ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించి మద్దతు ధర పొందాలని ప్రభుత్వ సలహాదారు పోచారం శ్రీనివాస్‌రెడ్డి, ఆగ్రోస్ చైర్మన్ కాసుల బాల్‌రాజ్‌లు సూచించారు. మంగళవారం బోర్లం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో హన్మాజీపేట్‌లో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం పాటు పడుతుందని వారు తెలిపారు. రైతులకు మద్దతు ధర ప్రకటించి రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించేలా ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు.

గాడితప్పిన ఐసీడీఎస్ శాఖ

- సొంత శాఖలోని విభాగాల్లో ఏం జరుగుతుందో తెలియని పరిస్థితుల్లో ఉన్నతాధికారులు
- నిబంధనలకు విరుద్ధంగా గుడ్డిగా సంతకాలు
- జిల్లా కేంద్రంలోని సఖీ కేంద్రంలో అవకతవకలు జరిగినట్లు ఆరోపణలు
- కనీస పర్యవేక్షణ చేయకుండా ఇష్టారీతిన బిల్లుల చెల్లింపులు
- ప్రభుత్వ జీతం తీసుకుంటున్న వ్యక్తులకు నిర్వహణ బాధ్యతలు
- జిల్లా ఉన్నతస్థాయి అధికారులు దృష్టి సారిస్తే అవకతవకలు బట్టబయలు



ఐసీడీఎస్ కార్యాలయం

కామారెడ్డి టౌన్, అక్టోబరు 22(ఆంధ్రజ్యోతి): ఏదైన శాఖలో ఉన్న విభాగాల్లో ఆయా శాఖ ఉన్నతాధికారుల పర్యవేక్షణతో పాటు ఏదైన ఏజెన్సీలు, సొసైటీలు, ఎన్‌జీవోల ద్వారా ఆయా విభాగాల్లో కొనసాగుతున్న కార్యకలాపాలపై సంపూర్ణ అవగాహన ఉంటుంది. కానీ జిల్లా సంక్షేమ, మహిళ, శిశు, దివ్యాంగుల, వయో వృద్ధుల శాఖలో మాత్రం ఆ శాఖ పరిధిలో కొనసాగుతున్న విభాగాలపై అధికారులకు ఎలాంటి అవగాహన లేదంటే ఏ స్థాయిలో అధికారులు పని చేస్తున్నారో అర్థం చేసుకోవచ్చు. నిబంధనలకు విరుద్ధంగా అదే విభాగంలో పని చేస్తూ ప్రభుత్వ జీతం తీసుకుంటున్న వ్యక్తులకు నిర్వహణ బాధ్యతలు అప్పగించి రెండు సంవత్సరాలకు పైన అవుతున్నా ఆ విషయం వారికి తెలియదని చెప్పడం చూస్తేనే ఏ స్థాయిలో సదరు అధికారులకు ఆ శాఖ నిబంధనలపై పట్టు ఉందో అర్థం చేసుకోవచ్చు. జిల్లా కేంద్రంలోని ఐసీడీఎస్ పరిధిలోని సఖీ కేంద్ర నిర్వహణకు ఓ ఎన్‌జీవో సంస్థకు బాధ్యతలు అప్పగించగా ఆ సంస్థ చైర్మన్ గత కొన్ని సంవత్సరాలుగా అదే విభాగంలో విధులు నిర్వహిస్తు జీతాన్ని సైతం ఆ శాఖ ద్వారానే తీసుకుంటున్నా అధికారులు మాత్రం పట్టించుకోవడం లేదు.

సఖీ కేంద్రంలో భారీ ఎత్తున అవకతవకలు

కామారెడ్డి జిల్లా కేంద్రంలోని సఖీ కేంద్రంను 2019 సంవత్సరంలో ప్రారంభించారు. సెంటర్ నిర్వహణకు ఐసీడీఎస్ పర్యవేక్షణలో ఎన్‌జీవో సంస్థలకు అప్పగించారు. ఇప్పటికే మూడు, నాలుగు ఎన్‌జీవో సంస్థలు మారగా గత రెండు సంవత్సరాలుగా ఓ సొసైటీకి నిర్వహణ బాధ్యతలు అప్పగించారు. అయితే ఆ సంస్థకు చెందిన చైర్మన్ అదే శాఖలో బాల్య వివాహాల నివారణ విభాగంలో పనిచేస్తూ జీతం సైతం తీసుకుంటున్నాడు. అసలు సంస్థలో పని చేస్తున్న వ్యక్తికి సంబంధించిన ఎన్‌జీవోకు ఏ విధంగా నిర్వహణ బాధ్యతలు అప్పగించి బిల్లులు చెల్లిస్తారనే దానిపై సొంతశాఖలోనే సిబ్బంది చర్చించుకుంటున్నారు. పైగా ఈ విషయంపై గత కొన్ని నెలల క్రితం తీవ్ర చర్చ జరుగగా వరంగల్ నుంచి ఓ ఉన్నతస్థాయి అధికారి పరిశీలనకు వచ్చిన సమయంలో నిబంధనలకు విరుద్ధంగా సొంతశాఖలో పని చేస్తున్న వ్యక్తికి ఇచ్చారని గుర్తించి నిర్వహణ బాధ్యతలు సదరు వ్యక్తికి ఎలా అప్పగిస్తారని ప్రశ్నించారు. ఎక్కడ తమ పని తీరు బయటపడుతుందోనని ఉన్నతస్థాయి అధికారి కేటాయించాడని అప్పటి మందం ఐసీడీఎస్‌లోని కొందరు అధికారులు ఆ విషయాన్ని పూర్తిస్థాయి విచారణ జరుపుతామని చర్చను నిలిపి వేయించారని తెలుస్తోంది. పైగా ఐసీడీఎస్‌లో కొందరు సిబ్బంది మాయలు చేస్తూ ఈ విధంగా నిబంధనలు తుంగలో తొక్కుతున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. నిబంధనలకు విరుద్ధంగా బిల్లులు చెల్లించే సమయంలో చెక్కులపై తేదీని వేయకపోవడం, సఖీ కేంద్రానికి వస్తున్న బాధితులకు అసలు ఏ మేర సౌకర్యాలు కల్పిస్తున్నారనేది పర్యవేక్షించకపోవడం, తమ ఇతర అవసరాల కోసం వాడుకున్న ఖర్చును కేంద్ర నిర్వహణకు ఖర్చు చేసినట్లు చూపడం, బిల్లులు మాత్రం ఉంటాయే తప్ప ఆయా వస్తువుల్లో కనీసం చారానా వంతు కూడా కేంద్రాలకు తీసుకురావడం లేదనే విమర్శలు లేకపోలేదు. ఇంత జరుగుతున్నా పూర్తిస్థాయిలో పర్యవేక్షించాల్సిన అధికారులు పట్టించుకోవడం లేదని తెలుస్తోంది.

స్వామి కార్యానికి మంచి చోటుకి బదిలీలు

ఐసీడీఎస్‌లో పని చేస్తున్న కొందరు సిబ్బంది ఆయా విభాగాల్లో పని చేస్తున్న నిర్వహకులకు మేలు చేయడంతో రాజకీయ అండదండలు ఉన్న సదరు నిర్వాహకులు వారికి బదిలీల్లో మంచిచోటు వచ్చేలా పైరవీలు సైతం చేసి పెడుతున్నారని తెలుస్తోంది. గతంలో ఇక్కడ పని చేసిన ఒకరిద్దరు ఉద్యోగులు నిర్వహకులకు చేసిన స్వామి కార్యానికి మంచిచోటుకు బదిలీపై వెళ్లారని ఐసీడీఎస్‌లోని కొందరు సిబ్బంది పేర్కొనడం గమనార్హం. ప్రస్తుతం మరో అధికారి సైతం బదిలీకి ప్రయత్నాలు మొదలుపెట్టాడని ఒకటి రెండు రోజుల్లో ఆయనకు సైతం మంచి స్థానంలో పోస్టింగ్ రావడంతో పాటు రిలీవ్ అయ్యే అవకాశం ఉందని సొంత శాఖలోనే గుసగుసలు వినిపిస్తున్నాయి. గాడితప్పుతున్న ఐసీడీఎస్ అధికారుల పనితీరు, సఖీ కేంద్రంలో జరుగుతున్న అవకతవకలు, ఇతర విభాగాల్లో ఉద్యోగుల పనితీరుపై జిల్లా ఉన్నతస్థాయి అధికారులు పూర్తిస్థాయి విచారణ జరిపితే అనేక విషయాలు బయటపడుతాయని అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి.

సఖీ కేంద్రంలో జరుగుతున్న అవకతవకలపై విచారణ చేపడతాం

● బావయ్య, ఐసీడీఎస్ పీడీ, కామారెడ్డి

సఖీ కేంద్రంలో ఏవైన అవకతవకలు జరిగినట్లు తెలిస్తే పూర్తిస్థాయి విచారణ జరిపి చర్యలు చేపడుతాం. నిబంధనలకు విరుద్ధంగా జరుగుతున్న అంశాలపై, బాధితులకు అందుతున్న సౌకర్యాలపై దృష్టి సారిస్తాం. సఖీ కేంద్రంలో నిబంధనల ఉల్లంఘన జరుగుతున్న విషయం ఇంతవరకు తన దృష్టికి రాలేదు.

హిందూ దేవాలయాలపై దాడులు నిరసిస్తూ అంకాపూర్‌లో ధర్నా



అంకాపూర్‌లో ధర్నా చేస్తున్న హిందూ సమితి సభ్యులు

ఆర్మూర్‌రూరల్, అక్టోబరు22(ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో ఇటీవల హిందు దేవాలయాలపై జరుగుతున్న దాడులను నిరసిస్తూ మంగళవారం ఆర్మూర్ మండలం అంకాపూర్ గ్రామంలో జాతీయరహదారిపై హిందు సమితి ఆధ్వర్యంలో ధర్నా, రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా హిందు సమితి అధ్యక్షుడు నల్ల బోర్రయ్య, న్యాయవాది జెస్సు అనిల్‌కుమార్ మాట్లాడుతూ వరుసగా హిందు దేవాలయాలపై దాడులు చేయడం హిందువుల మనోభావాలను దెబ్బతీయడమేనన్నారు. ఇంత జరుగుతున్న రాష్ట్ర ప్రభుత్వం నిమ్మకు నిరెత్తినట్టు వ్యవహరిస్తుందని వారు విమర్శిం చారు. ఇదీ హిందు ప్రజలపై రాష్ట్ర ప్రభుత్వానికి ఉన్న వ్యతిరేక భావమేనన్నారు. హిందువులు పూజించే విగ్రహాలు, దేవాలయాలపై దాడులు చేయాలని, ప్రణాళికలో భాగంగానే ముత్యాలమ్మ గుడిపై, ఇతర దేవాలయాలపై దాడులు జరుగుతున్నా యన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా కళ్లు తెరిచి కులమతాలకు అతీతంగా రాష్ట్రంలో శాంతియుత వాతావరణాన్ని కాపాడే బాధ్యత తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో అంకాపూర్ వీడీసీసభ్యులు, గ్రామప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

రాంపూర్‌లో భూఆక్రమణపై సబ్ కలెక్టర్ విచారణ



రాంపూర్‌లో ఫిర్యాదుపై విచారణ జరుపుతున్న సబ్ కలెక్టర్

కోటగిరి,అక్టోబరు22(ఆంధ్రజ్యోతి): కోటగిరి మండలంలోని రాంపూర్ శివారులో భూఆక్రమణ ఫిర్యాదుపై మంగళవారం బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో విచారణ జరిపారు. గ్రామానికి చెందిన ఓ వ్యక్తి 43/11 సర్వే నెంబర్‌లో తనకు కేటాయించిన స్థలాన్ని కాకుండా ఇతర భూమిని కబ్జా చేసినట్లు గ్రామస్థులు ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు స్థలాన్ని సబ్ కలెక్టర్ పరిశీలించి సమగ్ర విచారణ జరిపి నివేదిక ఇవ్వాలని తహసీల్దార్ గంగాధర్‌ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ సయ్యద్ హుస్సేన్, సర్వే అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ప్రతీ బీజేపీ కార్యకర్త సైనికుడిలా పని చేయాలి

నందిపేట, అక్టోబరు22: పార్టీ సభ్యత్వ నమోదు కోసం ప్రతీ బీజేపీ కార్యకర్త సైనికుడిలా పని చేయాని భారతీయ జనతా పార్టీ పరిశీలకులు కోటపాటి నర్సింహ నాయకుడు కోరారు. మంగళవారం నందిపేట మండల కేంద్రంలోని పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి ఆలయంలో మండల సభ్యత్వ నమోదు సమీక్షా సమావేశం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా టెలికాం మెంబర్ ఏలిగేటి రాజు, జిల్లా కార్యదర్శి గంగోని సంతోష్, బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షులు నాగ సురేష్, నాయకులు గాండ్ల నర్సాగౌడ్, ఉన్నారు.

బాల్కొండ ఖిల్లాను సందర్శించిన ఉన్నతాధికారులు

ముప్కాల్, అక్టోబరు22(ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని అల్లకొండ ఖిల్లా రాష్ట్ర పురవాస్తు శాఖ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు మంగళవారం ఉదయం స్పెషల్ ఆఫీసర్ దీరాజ్ బృందం సందర్శించారు. ఫోటో గ్రాఫీ బృందం ఖిల్లాను సందర్శించారు. నిజామాబాద్ పురవాస్తు శాఖ మ్యూ జియం ఇన్‌చార్జీ జి.రాజేందర్ వారితో కలిసి ఖిల్లా విశేషాలు వివరించారు. ఈకార్యక్రమంలో ఖిల్లా పరిరక్షణ సమితి సభ్యులు,తదితర అధికారులు ఉన్నారు.

నలుగురు ట్రాన్స్‌కో ఏఏఈల బాధ్యతల స్వీకరణ

నందిపేట, అక్టోబరు22: నందిపేట సబ్ డివిజనల్ పరిధిలోని నందిపేట, మాక్లూర్, డొంకేశ్వర మండల పరిధిలో ఉన్న 33/11కెవి సబ్ స్టేషన్‌లలో నలుగురు ట్రాన్స్‌కో ఏఏఈలు మంగళవారం బాధ్యతలు స్వీకరించినట్లు ఏడీఈ అశోక్ తెలిపారు. ఇటీవల జరిగిన ట్రాన్స్‌కో అధికారుల బదిలీల్లో నందిపేట సబ్ స్టేషన్ ఏఏఈగా తూము రవి, నూతుపల్లి ఏఏఈగా రమేష్, మాక్లూర్ ఏఏఈగా మిథున్, గొట్టుముక్కుల ఏఏఈగా సయ్యద్ ఇలియాస్ షైమద్‌లు బదిలీపై వచ్చారు. ఈ నలుగురు ఏఏఈలు బాధ్యతలు స్వీకరించినట్లు ఏడీఈ అశోక్ చెప్పారు.

నగరంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన



అభివృద్ధి పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

సుభాష్‌నగర్, అక్టోబరు 22 (ఆంధ్రజ్యోతి): నగర అభివృద్దే లక్ష్యంగా పనిచేస్తున్నాని అర్బన్ శాసన సభ్యుడు ధన్‌పాల్ సూర్యనారాయణ అన్నారు. నగరంలోని 22, 23 డివిజన్‌లలోని సీసీరోడ్డు, బీటీరోడ్డు పనులకు నగర మేయర్ దండు నీతూకిరణ్‌తో కలిసి భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ధన్‌పాల్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఇక్కడ ఉన్న కాంగ్రెస్ నాయకులకు నామినేటె్ పదవులు ఇచ్చే శ్రద్ధ జిల్లా అభివృద్ధిపై లేదన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ ఆ పార్టీ నిరుద్యోగులకు ఉపాధి కల్పిస్తున్నారని అన్నారు. అభివృద్ధి కోసం ప్రజల పక్షాన పోరాటం చేయడానికి సిద్ధంగా ఉన్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్లు సుమిత్ర, కల్పన, ఉమారాణి, లత, తదితరులు పాల్గొన్నారు.

దుబ్బ ప్రాంతంతో విడదీయలేని అనుబంధం

● పీసీసీ అధ్యక్షుడు మహేష్‌కుమార్‌గౌడ్

నిజామాబాద్ అర్బన్, అక్టోబరు 22 (ఆంధ్రజ్యోతి): తాను డిగ్రీ చదివిన రోజుల నుంచి దుబ్బ ప్రాంతంతో తనకు విడదీయలేని అనుబంధం ఉందని అది ఎప్పటికి కొనసాగుతుందని టిపిసిసి అధ్యక్షుడు మహేష్‌కుమార్‌గౌడ్ అన్నారు. మంగళవారం కాంగ్రెస్ సీనియర్ నాయకుడు కౌడపు శరత్ అనారోగ్యంతో బాధపడుతుండగా ఆయన ఇంటికి వెళ్లి పరామర్శించారు. అనంతరం ఆయన చిన్ననాటి మిత్రులైన కౌడపు గంగాధర్, అజ్జన్ సుదన్‌ల నివాసానికి వెళ్లి వారితో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డిగ్రీ చదివే రోజుల నుంచి ప్రతీరోజు దుబ్బకు వచ్చేవాడని ఈ ప్రాంత వాసులతో తనకు ఎంతో అనుబంధం ఉందన్నారు. కాలేజీ సెలవున్న ప్రతీరోజు దుబ్బకు వచ్చి ఆగయ్య హోటల్‌లో టీ తాగేవాడినని ఆయన గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు గడుగు గంగాధర్, మానాల మోహన్‌రెడ్డి, కేశవేణు, రత్నాకర్, బంటు బలరాం, దారం సాయిలు, తదితరులు పాల్గొన్నారు.

టాస్క్‌ఫోర్స్ మాజీ ఏసీపీ సస్పెన్షన్

నిజామాబాద్ అర్బన్, అక్టోబరు 22 (ఆంధ్రజ్యోతి): నిజామాబాద్ టాస్క్‌ఫోర్స్ ఏసీపీగా గతంలో విధులు నిర్వహించిన విష్ణుమూర్తిపై సస్పెన్షన్ వేటు పడింది.ఈమేరకు డీజీపీ మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు.అవినీతి, అక్రమ వసూళ్ల నేపథ్యంలో విష్ణుమూర్తిని ఇటీవల బదిలీపై వెళ్లిన సీపీ కల్మేశ్వర్ ఈనెల 11న డీజీపీ కార్యాలయానికి అటాచ్ చేశారు. డిచ్‌పల్లి ఏడవ బెటాలియన్ అసిస్టెంట్ కమాండెంట్‌గా పనిచేసిన విష్ణుమూర్తి ఏడాది క్రితం డిప్యూటేషన్‌పైన టాస్క్‌ఫోర్స్‌కు వచ్చారు.టాస్క్‌ఫోర్స్‌పై ఆరోపణల నేపథ్యంలో ఆ విభాగాన్ని మాజీ సీపీ ప్రక్షాళన చేశారు. ఇద్దరు కానిస్టేబుళ్లను సస్పెండ్ చేయడంతో పాటుఏడుగురిని బదిలీ చేశారు.డీజీపీ కార్యాలయానికి అటాచ్‌చేసిన ఏసీపీ విష్ణుమూర్తిపై విచారణ జరిపిన ఉన్నతాధికారులు సస్పెన్షన్ వేటు వేశారు.

ప్రతీ ధాన్యం గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుంది

● వేల్పూర్ ఏఎంసీ చైర్మన్ కొత్తింటి ముత్యంరెడ్డి



రామన్నపేట్‌లో కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఏఎంసీ చైర్మన్

వేల్పూర్, అక్టోబరు22(ఆంధ్రజ్యోతి): రైతులు పండించే వరిధాన్యం ప్రతి గింజను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని వేల్పూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తంటి ముత్యంరెడ్డి అన్నారు. మంగళవారం వేల్పూర్ మండలం రామన్నపేట్ గ్రామంలో ఐకెపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరిధాన్యాన్ని ఎఎంసీ వైస్‌చైర్మన్ గడ్డం నర్సారెడ్డితో కలిసి చైర్మన్ ముత్యంరెడ్డి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం నిరంతరం పాటుపడు తుం దన్నారు. రైతులను రాజును చేయడమే కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ లక్ష్యమన్నారు. రైతులకు సన్నరకం ధాన్యాన్ని రూ.2300, దొడ్డు రకం ధాన్యానికి రూ.2320 మద్దతు ధర ఇవ్వ డంతో పాటు రూ.500 బోనస్ అందజేయడం జరుగుతుందన్నారు. రైతులు మధ్య దళారులకు విక్రయించి మోసపోవద్దని, ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించాలన్నారు. ఐకెపీ ద్వారా ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాన్ని రైతులు, మహిళలు సద్వినియోగం చేసుకోవాలని మహిళ సంఘాల అభివృద్ధి కోసం సెంటర్‌ను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. దీనికి సంబంధించిన సభ్యులు, మహిళ సభ్యులు, ఐకెపీ అధికారులు సెంటర్‌కు వచ్చే రైతులకు ఇబ్బందులు కలుగకుండా చూ డాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎఎంసీ వైస్‌చైర్మన్ గడ్డం నర్సారెడ్డి, డైరెక్టర్‌లు ఇమ్రాన్, మండల వ్యవ సా యాధికారిణి శృతి, ఐకెపీ ఏపీఎం కిరణ్, పీసీలు రవి, ప్రకాష్, మురళీ, ఏఈవో షబ్బీర్, కాంగ్రెస్ మండల ఇన్‌చార్జీ చరణ్, రైతులు శోభన్‌రెడ్డి, పడకంటి మోహన్‌రెడ్డి, చిన్నయ్య, బెల్దరి నవీన్, గుమ్ముల లింబాద్రి, ఎలుక సురేష్, మహిళ సమాఖ్య అధ్యక్షులు మాణిక్యరావు, సభ్యులు పాల్గొన్నారు.

● వరిధాన్యాన్ని దళారులకు అమ్మి మోసపోవద్దు

మోర్తాడ్: రైతులు వరిధాన్యాన్ని మధ్యదళారులకు అమ్మి మోసపోవద్దని, ప్రభుత్వం సహకార సంఘాల ద్వారా ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాల్లో తమ ధాన్యాన్ని విక్రయించాలని మోర్తాడ్ పీఏసీఎస్ చైర్మన్ అశోక్‌రెడ్డి అన్నారు. మంగళవారం స్థానిక పీఏసీఎస్‌లో వరికొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఏ గ్రేడ్ వరిధాన్యానికి రూ.2320, బి గ్రేడ్‌కు రూ.2300 మద్దతు ధర ఇస్తుందని ఆయన వివరించారు. రైతులు కొనుగోలు కేంద్రాల్లో దాన్యాన్ని విక్రయించి మద్దతు ధర పొందాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ డైరెక్టర్ మోత్కు భూమన్న, వ్యవసాయాధికారి హరీష్‌కుమార్, డైరెక్టర్‌లు ఏలాల భూమారెడ్డి, ముత్యాల లక్ష్మణ్, కార్యదర్శి కాశీరాం, ఇతర డైరెక్టర్‌లు, రైతులు పాల్గొన్నారు.

● బాబాపూర్‌లో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

భీమ్‌గల్‌రూరల్: మండలంలోని బాబాపూర్ గ్రామంలో ఐకెపీ ఆధ్వర్యంలో మంగళవారం ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కమ్మర్‌పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పాలెపు నర్సయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా రైతులు వరిధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించి మద్దతు ధర పొందాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు జేజే.నర్సయ్య, కుంట రమేష్, కోదడి రాజు, కోదడి లింబాద్రి, చిన్నారెడ్డి, గోపాల్‌నాయక్, జుబేద్, ఐకెపీ ఏపీఎం రవీందర్, సెర్ప్ అధికారులు కుంట శ్రీనివాస్, పురస్తు నరేష్, సాయిలు, బాస్కర్, గడాల రఘు, తదితరులు పాల్గొన్నారు.

రైటప్‌05బిఎస్‌పీ22: ముద్దాయిన ధాన్యంను చూపుతున్న రైతులు

● తడిసి ముద్దయిన ధాన్యం

వర్ని: వర్ని మండలం జాకోరా గ్రామ శివారులో అకాల వర్షాలు అన్నదాతలను అతలాకుతలం చేశాయి. చేతికొచ్చిన పంటను కోసి ఆరబెట్టి అమ్ముకుందామనుకున్న కౌలు రైతులకు కడగండ్లు మిగిల్చాయి. భారీ వర్షం కారణంగా ధాన్యం తడిసి మొలకెత్తాయి. దీంతో కౌలు రైతులు గుట్ట మీది దత్తు, కయితి బాలయ్య, ఒడ్డె సాయిలు తాము తీవ్రంగా నష్టపోయామని ప్రభుత్వం ఆదుకోవాలని కోరుతున్నారు.

● ఘన్‌పూర్ లో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

డిచ్‌పల్లి, అక్టోబరు 22: డిచ్‌పల్లి ప్రాథమిక సహకార సంఘం ఆధ్వర్యంలో ఘన్‌పూర్ గ్రామంలో ఏర్పాటు చేసి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని చైర్మన్ రాంచందర్ గౌడ్ మంగళవారం ప్రారంభించారు. కొనుగోలు కేంద్రాల్లో నే రైతులు ధాన్యం విక్రయించుకోవాలని దళారులను నమ్మి మోసపోవద్దని కోరారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ సతీశ్ రెడ్డి, కుమ్మరి చిన్న గంగారాం, రవేశ్, గంగారెడ్డి, హరిచంద్, ఏఎమ్‌సీ డైరెక్టర్, డీసీఎంఎస్ డైరెక్టర్ రాజేశ్వర్ పాల్గొన్నారు.

సిరికొండ: ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే రైతులు దాన్యాన్ని విక్రయించుకోవాలని ఐడీసీఎంఎస్ అధ్యక్షులు తారచంద్ నాయక్ రైతులకు విజ్ఞప్తి చేశారు. సిరికొండ మండలంలోని రావుట్ల, దూప్య తండాల్లో ఏర్పాటు చేసిన కేంద్రాలను తారచంద్ నాయక్ ప్రారంభించారు.

● కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన నర్సయ్య

మాట్లాడుతూ రైతులు దళారులను నమ్మి మోసపోద్దని కోరారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన కేంద్రాల్లోనే దాన్యాన్ని అమ్ముకుని లాభపడాలని ఆయన కోరారు. ఈ కార్యక్ర మంలో పీఏసీఎస్ అధ్యక్షుడు మాలవత్ రాములు, ఉపాధ్యక్షుడు అబ్బాస్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బుచ్చరెడ్డి, డైరెక్టర్లు సంపత్‌రెడ్డి,శ్రీనివాస్‌రెడ్డి,చిన్నారెడ్డి, తెడ్ల లక్ష్మన్, బీమయ్య,బుచ్చన్న, ఎల్లయ్య పాల్గొన్నారు.

పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాల పంపిణీ



సోంపూర్‌లో గాలికుంటు టీకాలు వేస్తున్న దృశ్యం

కోటగిరి,అక్టోబరు22(ఆంధ్రజ్యోతి): పొతంగల్ మండలంలోని సోంపూర్ గ్రామంలో మంగళవారం పశువులకు ఉచిత గాలికుంటు వ్యాధి నివారణ టీకాల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రతి ఒక్కరు తమ పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలను తప్పనిసరి వేయించాలని పశువైద్య అధికారి సురేష్ సూచించారు. ఈ కార్యక్రమంలో పశు వైద్య సిబ్బంది మంజుల, సుధీర్, గోపాల మిత్ర తుకారాం తదితరులు పాల్గొన్నారు.

మాక్లూర్: మండలంలోని బోంకన్‌పల్లి గ్రామంలో పాడి పశువులకు పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో మంగళవారం పశువైద్యాధి కారి డాక్టర్ ఉమా మసాహెర్ తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో పశువైద్య సిబ్బందితో పాటు రైతులు పాల్గొన్నారు.

జక్రాన్‌పల్లి: మండలంలోని సికింద్రాపూర్ గ్రామంలో మంగళవారం పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేశారు. గ్రామంలోని 315 పశువులకు, 80ఆవులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేసినట్టు పశువైద్యాధికారిణి హర్షిత తెలిపారు. ఈ కార్యక్రమంలో పశువైద్యాధికారిణి శశిరేఖ, గోపాలమిత్ర రాజ్‌కుమార్, వీడీసీసభ్యులు, రైతులు పాల్గొన్నారు.

డిచ్‌పల్లిలో కొమురం భీం జయంతి వేడుకలు



చేపూర్‌లో కొమురంభీం చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న ఆదివాసినాయకులు

డిచ్‌పల్లి, అక్టోబర్ 22 మండల కేంద్రంలో తహసీల్ కార్యాలయం పక్కన కొమురం భీం జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి నాయక్ పోడ్ జిల్లా ఉపాధ్యక్షుడు వాసరి సాయినాథ్ పూలమాల వేసి నివాళ్లు అర్పిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అడవి బిడ్డల పులి, ఆది వాసీల హక్కుల వీరుడు కొమురం భీం అని ఆయన సేవలను కొనియా డారు. ఆదివాసీలంత ఆయన అడుగు జాడల్లో నడవలన్నారు. ఈ కార్యక్రమంలో నాయక్ పోడ్ ప్రతినిధులు శేఖర్, మోహన్, శ్రీనివాస్, సాయిలు, కిషన్, బాలయ్య, సాగర్, పాల్గొన్నారు.

సిరికొండ: ఆదివాసుల ఆత్మగౌరవ ప్రతీక స్వయం పాలన అస్తిత్వ ఉద్యమాల వేగుచుక్క కొమరం భీమ్ అని సత్యాశోధక్ పాఠశాల ప్రిన్స్‌పాల్ ఆర్.నర్సయ్య కొనియాడారు. జమీన్‌జంగల్ కోసం పోరాడిని ఆదివాసి బిడ్డా కొమరంబీమ్ జయంతిని సిరికొండలో నిర్వహించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గోన్నారు.

ముప్కాల్: మండల కేంద్రంలో ఆదివాసి సంఘం ఆధ్వర్యంలో మంగళవారం 123వ కొమురంబీం జయంతి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఆదివాసీలు కొమురంబీం ఆదర్శంగా తీసుకొని ఆయన అడుగుజాడల్లో నడ వాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సంఘ అధ్యక్షుడు కంచు శ్రావణ్, కార్యవర్గ సభ్యుడు సతీష్, కంచు విజయ్, తదితరులు పాల్గొన్నారు.

డొంకేశ్వర్: ఆదివాసి హక్కుల కోసం పోరాడిన కోమురం భీం అడుగు జాడల్లో ప్రతీఒక్కరు నడవాలని సంఘం సభ్యులు అన్నారు. మంగళశారం డొంకేశ్వర్ మండలంలోని నడ్కుడ గ్రామశివారులో ఏర్పాటు చేసిన కొమురంభీం విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. నాదేపల్లి చిన్నయానం, అన్నారం,సిర్పూర్ గ్రామాలలో వేడుకలను ఘనంగా నిర్వహించారు.

ఆర్మూర్‌రూరల్: చేపూర్ గ్రామంలో ఆదివాసి నాయకపోడు సేవ సంఘం ఆధ్వర్యంలో మంగళవారం కొమురంబీం 123వ జయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా కొమురంబీం విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. సేవ సంఘం అధ్యక్షుడు మెడిపల్లి గిరిష్, రాటం భూమన్న మాట్లాడుతూ జల్,జంగల్,జమీన్ నినాదంతో నిజాం సర్కారుతో పోరాడిన గొప్ప యోధుడు కొమురంబీం అని కొనియాడారు. ఆదివాసుల ఆరాధ్య దైవమైన కొమురంబీం ఆదివాసుల హక్కుల కోసం ఆదివాసి ప్రజలకు అడవిపై హక్కు కోసం పోరాటాలు చేశారన్నారు. ఈ కార్యక్రమం లో ఆదివాసి నాయకపోడు సంఘ సభ్యులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

ఎంఎడ్ 1వ సెమిస్టర్ బ్యాక్ లాగ్ పరీక్షల టైం టేబుల్ విడుదల

డిచ్‌పల్లి, అక్టోబరు 22(ఆంధ్రజ్యోతి): తెలంగాణ వర్సిటీ పరిధిలోని ఎంఎడ్ 1వ సెమిస్టర్ బ్యాకలగ్ పరీక్షల టైంటెబుల్ అక్టోబర్,నవంబర్ 2024 బ్యాచ్ విద్యార్థులకు మాత్రమే అపరాద రుసుము లేకుండా ఈ నెల 28లోపు చెల్లించాలని, అపరాధ రుసుముతో నవంబర్ 1 వరకు పీజు చెల్లించాలని సీవోఈ అరుణ ఒక ప్రకటన తెలిపారు. ఎంఎడ్ 1వ సెమిస్టర్ బ్యాకలగ్ 2023 బ్యాచ్ ఒక్క సబ్జెక్టుకు రూ.300, రెండు సబ్జెక్టులకు రూ.600 చెల్లించాలని అంతకు ఎక్కువగా ఉంటే రూ.1500 చెల్లించలన్నారు. పూర్తి వివరాలకు వర్సిటీ వెబ్‌సైట్ సంప్రదించలన్నారు.

చైన్ స్నాచింగ్ కేసులో ఇద్దరు నిందితుల అరెస్టు

వేల్పూర్, అక్టోబరు22(ఆంధ్రజ్యోతి): ఈనెల 20వ తేదీన వేల్పూర్ మండలంలోని లక్కోర క్రాస్ రోడ్డు వద్ద బస్సు కొరకు వేచి చూస్తున్న ఓ మహిళ మెడలో నుంచి బంగారు చైన్‌ను చైన్‌స్నాచర్ ఎస్సై నాగనాథ్ తెలిపారు. ఆర్మూర్‌రూరల్ సీఐ సీహెచ్.శ్రీధర్‌రెడ్డి ఆధ్వర్యంలో వేల్పూర్ పోలీస్‌స్టేషన్‌లో చైన్‌స్నాచర్ వివరాలు వెల్లడించారు. ఏ1,గా నిర్మల్‌లోని ప్రియదర్శిని నగర్‌కు చెందిన భూంపల్లి సంతోష్, ఏ2గా జక్రాన్‌పల్లి మండలం అర్గుల్‌కు చెందిన షేక్‌జైలోద్దిన్‌లను లక్కోర శివారులో ప్రాంతంలో అరెస్టు చేసి వారి నుంచి రెండున్నర తులాల బంగారు పుస్తెలతాడు స్వాధీనం చేసుకున్నామని, నిందితులు ఇద్దరు చెడువ్యాసానాలకు అలవాటు పడి సులభంగా డబ్బులు సంపాదించాలనే ఉద్దేశంతో ఈనెల 20న పెర్కిట్ నుంచి బైక్ పై మెట్‌పల్లి వైపు వెళ్తుండగా 11గంటల సమయంలో వేల్పూర్ క్రాస్‌రోడ్డులోని బస్టాండ్ వద్ద నిలిచి ఉన్న మహిళలను చూసి బైక్‌ను నిలిపి సంతోష్ అనే వ్యక్తి ఓ మహిళ మెడలో నుంచి బంగారు గొలుసును లాక్కోని బైక్‌పై పరారయ్యారు. మార్గ మధ్యలో అంక్సాపూర్ గ్రామం నుంచి పోచంపల్లి మీదుగా పడిగెల గ్రామానికి హైవే నిర్మల్‌కు వెళ్ళిపోయారు. మంగళవారం దొంగిలించిన బంగారును మెట్‌పల్లిలో అమ్ముకోవడానికి ఇద్దరు నిందితులు మార్గ మధ్యలో మధ్యాహ్నం 3 గంటల సమయంలో లక్కోర గ్రామశివారులో వస్తుండగా జాతీ యరహదారిపై పోలీసులు వాహనాల తనిఖీ చేస్తుండగా ఇద్దరునిందితులను పట్టుకోవడం జరిగిందని ఎస్సై తెలిపారు.

ఎంపీహెచ్‌డబ్ల్యు శిక్షణకు దరఖాస్తులు చేసుకోవాలి

ఆర్మూర్‌రూరల్, అక్టోబరు22(ఆంధ్రజ్యోతి): పెర్కిట్‌లోని దుర్గాబాయ్ మహి ళ శిశు వికాస కేంద్రం(మహిళా ప్రాంగణం)లో రాష్ట్ర మహిళ సహకార అభి వృద్ధి సంస్థ హైదరాబాద్ వారి సహకారంతో ఎంపీహెచ్‌డబ్ల్యు (పిమెల్) శిక్షణ కార్యక్రమం ప్రారంభిస్తున్నామని జిల్లా అధికారిణి రాజశ్రీ తెలిపారు. ఆసక్తి గల ఎస్సీ, ఎస్టీ, మహిళ అభ్యర్థినిలు ఇంటర్ మెమో, ఎస్ఎస్‌సీ మెమో, టీసీ, బోనాఫైడ్, కమ్యూనిటీ సర్టిఫికెట్, రెసిడెన్సి సర్టిఫికెట్‌తో పాటు రెండు ఫోటోలు, రూ.200 డీడీ జత చేసి ఈనెల 26 తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఇతర వివరాలకు 8309463939, 9440355325నెంబర్‌లలో సంప్రదించాలని కోరారు.

పెండింగ్‌లో ఉన్న టీచర్ల సమస్యలను పరిష్కరించాలి



నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలుపుతున్న ముప్కాల్ పాఠశాల ఉపాధ్యాయులు

డొంకేశ్వర్,అక్టోబరు22(ఆంధ్రజ్యోతి):పెండింగ్‌లో ఉన్న ఉపాధ్యాయుల సమస్యలను కాంగ్రెస్ ప్రభుత్వంలో పరిష్కరిస్తామని హామీ ఇచ్చి విధంగానే నెరవేర్చాలని జిల్లా కార్యవర్గ సభ్యులు గంగాధర్ అన్నారు. మంగళవారం డొంకేశ్వర్ ప్రభుత్వ పాఠశాలలోని ప్రైమరీ జిల్లా పరిషత్ పాఠశాలలో నల్లబ్యా డ్జీలతో ఉపాధ్యాయులు నిరసన తెలిపారు.

డిచ్‌పల్లి: ప్రభుత్వంపెండింగ్‌లో ఉన్న డీఏ తోపాటు బిల్లులను ఉపాధ్యాయులకు మంజూరు చేయాలని 43శాతం పిట్‌మెంట్ తో పాటు పీఆర్సీ చెల్లించాలని నల్ల బ్యాడ్జీలు ధరించి మంగళవారం యానంపల్లి ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులు నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సంఘ బాధ్యులు రాజేశ్, రమనుజచారి, వెంకటరామ్, యాదవ్ పాల్గొన్నారు.

కమ్మర్‌పల్లి: పెండింగ్‌లో ఉన్న తమ సమస్యలను పరిస్కారించాలని కోరుతు తపస్ రాష్ట్ర శాఖ పిలుపు మేరకు మంగళవారం కమ్మర్‌పల్లి మండల వ్యాప్తంగా పాఠశాలల్లో మధ్యాహ్నబోజన విరామ సమయంలో తపస్ ఉపాధ్యాయులు నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన కార్యక్రమాలు చేపట్టారు. ఉపాధ్యాయ సంఘం నాయకులు హెచ్‌ఎం, తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ముప్కాల్: పెండింగ్‌లో ఉన్న విడుదల చేయాలని మంగళవారం ముప్కాల్ మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయులు నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలిపారు.

మాక్లూర్: ఉపాధ్యాయుల పెండింగ్ బిల్లులు తక్షణం పరిష్కరం కోరుతూ మంగళవారం మండలంలోని మానిక్‌బండార్ పాఠశాలలో తెలం గాణ ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో నల్ల బ్యాడ్జిలతో నిరసన దీక్ష చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

సిరికొండ మండలంలో చేప పిల్లల పంపిణీ

సిరికొండ అక్టోబరు 22 (ఆంధ్రజ్యోతి) సిరికొండ మండలంలోని వివిద గ్రామాల్లోని 47 చెరువుల్లో ఆరు లక్షల 51 వేల 150 చేప పిల్లలను మత్స్యశాఖ తరపున వదిలినట్లు జిల్లా మత్స్యశాఖ అధికారి ఆంజనేయ స్వామి తెలిపారు.ఈ కార్యక్రమంలో మత్స్య సహకార సంఘ సభ్యులు అమర్, గంగాధర్, సతీష్,లక్ష్మన్,అశోక్,శ్రీరంగం లక్ష్మన్,నారాయణ పాల్గొన్నారు.



రైతులకు అవగాహన కల్పిస్తున్న ఎస్సై రాజశేఖర్

రోడ్లపై ధాన్యాన్ని ఆరబెట్టొద్దు

మాక్లూర్, అక్టోబరు22(ఆంధ్రజ్యోతి): రైతులు తాము పండించిన ధాన్యాన్ని రోడ్లపై ఆరబెట్టడం వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయని, రోడ్లపై ఆరబెట్ట వద్దని రైతులకు సూచించారు. మంగళవారం మండలంలోని వేణుకిసాన్‌నగర్‌తాండాలో రోడ్లపై ఆరబోసిన ధాన్యాన్ని పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రోడ్లపై ధాన్యం ఆరబోస్తే వాహన రాకపోకలతో ధాన్యం పాడవడంతో రాత్రిళ్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని, కావున ధాన్యాన్ని ఆరబెట్టవద్దని సూచించారు. ఆయన వెంట పోలీసులు, రైతులు ఉన్నారు.

డ్రంకెన్ డ్రైవ్‌లో ఒకరికి రెండు రోజుల జైలు

ధర్పల్లి, అక్టోబరు22(ఆంధ్రజ్యోతి):డ్రంకెన్‌డ్రైవ్‌లో పట్టుబడిన వ్యక్తికి రెండు రోజుల జైలు శిక్ష విధించినట్టు ఎస్సై రామకృష్ణ మంగళ వారం తెలిపారు. గ్రామానికి చెందిన కచ్చకాయల గంగాధర్ మద్యం తాగి వాహనాన్ని నడుపుతూ పట్టుబడగా ఆయనను జిల్లా మెజిస్ట్రేట్ హాజరుపర్చామని ఆయన తెలిపారు. సదరు వ్యక్తికి జిల్లా మెజిస్ట్రేట్ రెండు రోజుల జైలు శిక్ష విధిస్తూ తీర్పు ఇచ్చినట్టు ఆయన తెలిపారు.

గుర్తు తెలియని వాహనం ఢీకొని ఒకరి మృతి

మోర్తాడ్,అక్టోబరు22(ఆంధ్రజ్యోతి): మండలంలోని గాండ్లపేట్ పెద్ద వాగు బ్రిడ్జి వద్ద గుర్తుతెలియని వాహనం ఢీకొట్టడంతో తీవ్ర గాయాలైన వ్యక్తిని పోలీసులు ఆసుపత్రికి తరలించగా మృతి చెందాడని ఎస్సై విక్రం తెలిపారు. మృతుడి వివరాలు ఇంక తెలియలేదని ఆయన అన్నారు. ఢీకొన్న వాహనం కోసం సీసీ ఫుటేజ్ పరిశీలిస్తున్నట్టు తెలిపారు. శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆర్మూర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేశామని ఎస్సై తెలిపారు.

గౌడ్‌లకు కాటమయ్య సెఫ్టీ కిట్ల పంపిణీ



కాటమయ్య సెఫ్టీ కిట్లను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే భూపతిరెడ్డి

జక్రాన్‌పల్లి, అక్టోబరు22(ఆంధ్రజ్యోతి): గౌడ్‌లకు కాటమయ్య సెఫ్టి కిట్‌లను నిజామాబాద్‌రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతిరెడ్డి పంపిణీ చేశారు. మంగళవారం మండలంలోని కొలిప్యాక్ గ్రామానికి చెందిన సాయాగౌడ్‌కు కాటమయ్య సెఫ్టి కిట్‌ను ఎమ్మెల్యే అందజేశారు. ఈ కార్యక్రమంలో నిజామాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ముప్ప గంగారెడ్డి, మాజీవైస్ఎంపీపీ జితేందర్‌నాయక్, కొలిప్యాక్ మాజీఎంపీటీసీ రమేష్, గౌడ కులస్థులు పాల్గొన్నారు.

రత్నాకర్ కుటుంబ సభ్యులకు పరామర్శ



రత్నాకర్ తల్లిని పరామర్శిస్తున్న మహేష్‌కుమార్‌గౌడ్ తదితరులు

నిజామాబాద్ అర్బన్, అక్టోబరు 22 (ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు రత్నాకర్ తల్లికి ఇటీవల మోకాలి కీళ్ల మార్పిడి శస్త్రచికిత్స జరుగగాఆమెను టీపీసీసీ అధ్యక్షుడు మహేష్‌కుమార్‌గౌడ్ మంగళవారం పరామర్శించారు. ఈసందర్భంగా ఆమె ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ప్రతీ కాంగ్రెస్ కార్యకర్తకు నాయకులు అండగా ఉంటామని మహేష్‌కుమార్‌గౌడ్ అన్నారు. ఆయన వెంట నాయకులు గడుగు గంగాధర్, సునీల్‌రెడ్డి, జావీద్ అక్రమ్, బబ్లుఖాన్, రాంభూపాల్ ఉన్నారు.

గురుకులంలో వికసించిన విద్యాకుసుమం

● పాఠశాల పూర్వ విద్యార్థికి ఎంబీబీఎస్ సీట్

● హర్షం వ్యక్తం చేస్తూ అభినందించిన ఉపాధ్యాయ బృందం



పోచంపాడ్‌లో ప్రితంను సన్మానిస్తున్న ఉపాధ్యాయ బృందం

మెండోర, అక్టోబరు22(ఆంధ్రజ్యోతి): తమ గురుకుల పాఠశాలలో ప్రితం ఐదో తరగతి నుంచి ఇంటర్మీడియేట్ సంవత్సరం వరకు చదువుకునే ఎంబీబీఎస్‌లో మంచి ర్యాంక్ సాధించి ఎంబీబీఎస్ సీట్ సాధించడంతో పోచంపాడ్ బాలుర గురుకుల పాఠశాల ఉపాధ్యా యల బృందం హర్షం వ్యక్తం చేస్తూ విద్యార్థి ప్రీతంను పూలమాల శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల వ్యా యమ ఉపాధ్యాయుడు సంజీవ్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

సమ్మెటీవ్ పరీక్షల పరిశీలన

ఆర్మూర్‌రూరల్, అక్టోబరు22(ఆంధ్రజ్యోతి): ఆర్మూర్ మున్సిపల్ పరిధిలోని పెర్కిట్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తెలుగు మీడి యంలో మంగళవారం సమ్మెటీవ్ పరీక్షలను డీసీఈబీ సెక్రెటరీ బి.సీతయ్య పరిశీలించారు. ఆయన పరీక్ష హాల్‌ను పరిశీలించి పరీక్షల నిర్వహణ తీరును అడిగితెలుసుకున్నారు. ప్రధానోపాధ్యాయుడు శ్రీని వాస్, ఇతర ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు.

రైలు కింద పడి గుర్తు తెలియని వ్యక్తి మృతి

ఆర్మూర్‌టౌన్, అక్టోబరు22(ఆంధ్రజ్యోతి): ఆర్మూర్ మండలం అంకాపూర్ గ్రామశివారులోని రైల్వేబ్రిడ్జి వద్ద రైలు పట్టాలపై గుర్తుతెలియని వ్యక్తి(50) రైలు కింద పడి ఆత్మహత్య చేసుకున్నట్టు రైల్వే ఎస్సై సాయిరెడ్డి తెలిపారు. సంఘటన స్థలంలో ఏలాంటి ఆధారాలు లభించలేదని, మృతుని శవం కుళ్లీ పోయి ఉందన్నారు. మృతదేహాన్ని నిజామాబాద్ ప్రభుత్వ ఆసుపత్రిలోని మార్చురికి తరలించి కేసు నమోదు చేశామన్నారు. మృతునికి సంబంధించిన వారు 8712658591 నెంబర్‌లో సంప్రదించాలన్నారు.

రోడ్డు ప్రమాదంలో యువకులకు గాయాలు

భీమ్‌గల్‌రూరల్, అక్టోబరు22(ఆంధ్రజ్యోతి): మండలంలోని బడా భీమ్‌గల్ శివారులో మంగళవారం భీమ్‌గల్‌లోని ఓ ప్రైవేటు పాఠశాలకు చెందిన బస్సు పిల్లలను గోనుగొప్పుల గ్రామం వీడిచిపెట్టి వచ్చే సమయంలో బస్సు డ్రైవర్ అతివేగంతో ద్విచక్ర వాహనంను ఢీకొట్టడంతో వాహనంపై ఉన్న ఇద్దరు కేతావత్ రాజు, విఠల్ అనే యువకులు తీవ్రంగా గాయపడ్డారు. వెంటనే స్థానికులు వారిని ఆసుపత్రికి తరలించారు. బస్సు డ్రైవర్‌పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు భీమ్‌గల్ ఎస్సై మహేష్ తెలిపారు.



లింగంపేట మండలం శెట్పల్లిలో కొనుగోలు కేంద్రంలో నిలిచిన వరద నీరు

రైతుకు ఎంత కష్టం!

- వర్షాలకు తడిసిపోతున్న ధాన్యం
- చేతికి వచ్చిన పంట కోయబోతే కొరివి.. అమ్మబోతే అడవి..

లింగంపేట, అక్టోబరు 22 (ఆంధ్రజ్యోతి): ఆరుగాలం శ్రమించే రైతుకు కష్టాలు తప్పడం లేదు. చేతికి వచ్చిన పంట కోయబోతే కొరివి అమ్మబోతే అడవి అన్న చందంగా తయారైంది పరిస్థితి. మంచి వర్షాలు కురిసి పంటలు బాగా పండినాయన్న సంతోషం రైతు కండ్లలో కనిపించకుండా చేస్తున్నాడు వరుణ దేవుడు. మండలంలో గత వారం రోజులుగా వరుసబెట్టి కురుస్తున్న వర్షాలతో రైతులు ఆగమవుతున్నారు. వరిపంటలన్ని చేతికి వచ్చాయి. కోసిన పంటను ఆరబెట్టలేక పంటను కోయాలంటే భయపడుతున్నాడు. కానీ కోయకపోతే వర్షాలకు పంటలు నేలకొరుగుతున్నాయి. కొనుగోలు కేంద్రాలకు తరలించిన ధాన్యం భారి వర్షాలకు వరదల్లో కొట్టుకుపోతుంది. దీంతో రైతు పరిస్థితి చేతికి వచ్చిన పంటను కోయాలన్నా భయమే, అమ్ముదామన్నా భయమే... రైతు కష్టం అడవి కాసిన వెన్నలలా తయారైంది. లింగంపేట మండలంలోని కొండాపూర్, భవానిపేట, జల్దిపల్లి గ్రామాలలో సోమవారం కురిసిన వర్షానికి కొనుగోలు కేంద్రాల వద్ద, పంట చేనుల వద్ద ఆరబోసిన ధాన్యం వరద నీటిలో కొట్టుకుపోయింది. మంగళవారం మండలంలోని శెట్పల్లి, పర్మల్ల, శెట్పల్లి సంగారెడ్డి, పొల్కంపేట, కన్నాపూర్, కోమట్‌పల్లి గ్రామాలలో వర్షం బీభత్సం సృష్టించింది. దీంతో రైతులు అయోమయానికి గురవుతున్నారు. జిల్లాలో ఇప్పటికి రైస్ మిల్లర్లతో అగ్రిమెంట్ కాకపోవడంతో కొనుగోలు కేంద్రాలు ప్రారంభించిన అధికారులు తూకం మాత్రం ప్రారంభించలేదు. దీంతో కొనుగోలు కేంద్రాల వద్ద ఆరబోసిన ధాన్యం ప్రతీ రోజు కురుస్తున్న వానకు ధాన్యాన్ని కాపాడుకునేందుకు నానా తిప్పలు పడల్సి వస్తుందని ఆవేదన చెందుతున్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి వెంటనే కొనుగోలు కేంద్రాలలో ధాన్యం తూకం వేయాలని రైతులు కోరుతున్నారు. తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని వారు కోరుతున్నారు. కొనుగోలు చేయాలని వారు కోరుతున్నారు.

ప్రభుత్వ పాఠశాలపై పట్టింపేది?

» నిధులు ఉన్నా.. మధ్యలోనే నిలిచిన భవన నిర్మాణం » శిథిలావస్థ గదులలో తరగతుల కొనసాగింపు

ఆంధ్రజ్యోతి పరిశీలన



శిథిలావస్థలో ప్రభుత్వ పాఠశాల భవనం

దొంగలు ధ్వంసం చేసిన కార్యాలయ తలుపులు

కూలిపోయేలా ఉన్న మూత్రశాలల గోడలు

భీమ్‌గల్, అక్టోబరు 22 (ఆంధ్రజ్యోతి): అన్ని ఉన్నా అల్లుడి నోట్లో శని ఉన్నట్లు భీమ్‌గల్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల పరిస్థితి ఉంది. ఎంతోమంది విద్యావేత్తలను అందించిన ఈ పాఠశాలను ఏ ఒక్కరూ పట్టించుకోవడంలేదు. ఇటీవల కురిసిన వర్షాలకు పాఠశాల భవనం ఎప్పుడు కూలుతుందో తెలియని పరిస్థితి ఉంది. ఆయనను చూసేదేమి లేక సమస్యల మధ్యే తరగతులను కొనసాగిస్తున్నారు. పాఠశాల నూతన భవనానికి నిధులు ఉన్నను నిర్మాణం మధ్యలోనే నిలిపవేశారు.

భీమ్‌గల్ పట్టణ కేంద్రంలో బస్టాండ్‌కు కొన్ని అడుగుల దూరంలో ఉన్న ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ప్రస్తుతం 170 మంది విద్యార్థులు చదువుకుంటున్నారు. ఈ భవనం 1942 సంవత్సరంలో నిర్మించడంతో ఇప్పుడు పూర్తి శిథిలావస్థకు చేరుకుంది. తరగతి గదులు, కార్యాలయ తలుపులు, కిటికీలు సక్రమంగా లేకపోవడంతో పాఠశాలలో దొంగలు పడి క్రీడా సామగ్రిని ఎత్తుకెళ్లి అసాంఘీక కార్యాకలాపాలకు పాల్పడుతున్నారు. పాఠశాల పైకప్పు పూర్తి లీకేజీలు ఉండడంతో వర్షం వచ్చిందంటే తలెత్తుతున్న ఇబ్బందులతో తాత్కాలిక మరమ్మతులు చేస్తూ కాలం వెల్లదీస్తున్నారు. పైగా పాఠశాలలోని మూత్రశాలలు కూడా గోడలు బీటలువారి శిథిలావస్థ దశలో ఉన్నాయి.

• మధ్యలోనే నిలిచిన నూతన భవనం

పాఠశాల మూడంతస్తుల నూతన భవన నిర్మాణానికి అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం మన ఊరు మన బడి ద్వారా రూ.77లక్షల 74వేల370లను మంజూరు చేసింది. దీనికి అప్పటి మంత్రి, ప్రస్తుత ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డి పనులకు శంకుస్థాపన కూడా చేశారు. ఈ పనులకు టెండర పిలిచి కాంట్రాక్టర్‌కు అప్పగించినా చకచక పనులు కొనసాగాయి. కానీ 25శాతం పనులు పూర్తి అయ్యిందో లేదో మధ్యలోనే పనులు నిలిచిపోయాయి. అప్పటి నుంచి ఆ పాఠశాలను పట్టించుకొని నాథుడే కరువయ్యారు.



నిధులు మంజూరైతే పనులు చేపడతాం

• స్వామి, మండల విద్యాధికారి, భీమ్‌గల్

పాఠశాలలో అదనపు గదుల నిర్మాణానికి గతంలో సర్వశిక్ష అభియాన్ ద్వారా నిధులు మంజూరయ్యాయని అట్టి నిధులతో కాంట్రాక్టర్ బెస్మింట్ లేవల్ వరకు పనులు చేపట్టాడు. మళ్ళీ మన ఊరు మన బడి పథకంలో మిగిలిన పనులు చేసేందుకు వివేదిక తయారు చేయగా కొంత పనులు కాంట్రాక్టర్ చేపట్టారు. కానీ ఇప్పటి వరకు దాని సంబంధించిన డబ్బులు మాత్రం విడుదల కాలేదు.



సమస్యలను నాయకుల దృష్టికి తీసుకువెళ్తాం

• సయ్యద్ రహమాన్, ఎన్ఎస్‌యూఐ జిల్లా ఉపాధ్యక్షుడు, భీమ్‌గల్

ప్రభుత్వ పాఠశాలలో నెలకొని ఉన్న సమస్యలను కాంగ్రెస్ పార్టీ నాయకులు దృష్టికి తీసుకువెళ్తాం. అన్ని సమస్య పరిష్కరించాలని ఎన్ఎస్‌యూఐ ద్వారా పోరాటాలు చేస్తాం.

సీఎంను కలిసిన టీయూ వీసీ

• తెలంగాణ వర్సిటీ అభివృద్దే లక్ష్యంగా పనిచేయాలని దిశానిర్దేశం

డిచ్‌పల్లి, అక్టోబరు22 తెలంగాణ యూనివర్సిటీ వీసీగా పదవి బాధ్యతలు స్వీకరించిన ప్రొ.యాదగిరి రావు మంగళవారం సీఎం నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ విద్యారంగానికి ప్రభుత్వం అత్యధిక ప్రాధన్యత ఇస్తుందని అనుభవం ఉన్న ప్రొ.యాదగిరి రావుని టీయూ వీసీగా నియామించామని అందుకు కష్టపడి పనిచేయాలని సీఎం సూచించినట్లు వీసీ తెలిపారు. స్థానిక ప్రజాప్రతినిధుల సహకారంతో వర్సిటీ అభివృద్ధికి కృసి చేయాలని సూచించారని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర పునర్ నిర్మాణంలో భాగంగా రాష్ట్రప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన విద్యారంగ అభివృద్ధికి పాటు పడాలని వర్సిటీలలో మౌలిక వసతుల ఏర్పాటుకు సరైన ప్రణాళికలతో వస్తే ప్రభుత్వం నిధులు మంజూరు చేసి అన్ని విధాలుగా సహకరిస్తామని హామీ ఇచ్చారని పేర్కొన్నారు. కార్యక్రమంలో బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి, రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి పాల్గొన్నారు.

ప్రిన్సిపల్ సెక్రటరీని కలిసిన వీసీ

తెలంగాణ యూనివర్సిటీ వీసీగా బాధ్యతలు తీసుకున్న ప్రొ.యాదగిరిరావు సీఎంను కలిసిన అనంతరం మంగళవారం గవర్నమెంట్ ప్రిన్సిపల్ సెక్రటరీ బుర్రవెంకటేశంను మార్యదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వీసీకి ప్రిన్సిపల్ సెక్రటరి శుభాకాంక్షలు తెలిపారు.



సీఎం రేవంత్‌రెడ్డిని కలిసి పుష్పగుచ్ఛం అందజేస్తున్న టీయూ వీసీ యాదగిరి రావు

చదువును మించిన ఆస్తిలేదు

• ప్రభుత్వ కళాశాలల్లోనే సృజనాత్మక విద్య: జిల్లా ఇంటర్మీడియెట్ విద్యాధికారి శేఖ్ సలామ్



విద్యార్థుల తల్లిదండ్రుల సమావేశంలో మాట్లాడుతున్న శేఖ్ సలామ్

లింగంపేట, అక్టోబరు 22 (ఆంధ్రజ్యోతి): చదువును మించిన ఆస్తి లేదని చక్కగా చదువుకుంటే అనుకున్న లక్ష్యాన్ని చేరి సమాజంలో గౌరవంగా బ్రతుకవచ్చునని ఇంటర్మీడియట్ జిల్లా విద్యాధికారి శెఖ్‌సలామ్ అన్నారు. ఆయన మంగళవారం లింగంపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నిర్వహించిన విద్యార్థుల తల్లిదండ్రుల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లాలోని అన్ని కళాశాలల్లో తల్లిదండ్రుల సమావేశాలు నిర్వహిస్తున్నామని ప్రభుత్వ కళాశాలల్లో విద్యార్థులకు ఉచిత అడ్మిషన్‌తో పాటు ఉచితంగా పాఠ్యపుస్తకాలు, ఉపకారవేతనాలు అందిస్తున్నామని, విద్యార్థులకు ఎలాంటి ఒత్తిడి లేకుండా సృజనాత్మక విద్యను అందిస్తున్నామని ఆయన తెలియజేశారు. ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు ఎమ్‌సెట్, నీటిలలోను ఉచితంగా కోచింగ్ అందిస్తున్నామని ఆయన తెలిపారు. గ్రామాలలోని విద్యార్థులు కళాశాలకు రెగ్యూలర్‌గా రావడం లేదని దీంతో విద్యార్థులకు నష్టం జరుగుతుందని ఆయన తెలియజేశారు. విద్యార్థుల తల్లిదండ్రులు విద్యార్థులను క్రమం తప్పకుండా కళాశాలకు పంపాలని ఆయన సూచించారు. మండలంలోని పొల్కంపేట, శెట్పల్లిసంగారెడ్డి గ్రామాల నుంచి వచ్చే విద్యార్థులకు బస్సులు ఆలస్యంగా రావడంతో సుమారు 100 మంది విద్యార్థులు కళాశాలకు ఆలస్యంగా వస్తున్నారని సాయంత్రం తొందరగా వెళ్లతున్నారని ప్రిన్సిపాల్ నరెందర్ అధికారి దృష్టికి తీసుకువెళ్లగా ఆయన వెంటనే కామారెడ్డి ఆర్టీసీ డీఎంకు ఫోన్‌లో మాట్లాడి విషయం తెలియజేశారు. ఉదయం 9.30 గంటల వరకు విద్యార్థులు కళాశాలకు వచ్చేల బస్సులు నడుపుతామని డీఎం తెలియజేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ నరేందర్, లెక్చరర్లు శివ, రాజయ్య, అంజమ్మ, స్వామిగౌడ్, అంజయ్య, నాగు, శ్రీలత, విద్యార్థుల తల్లిదండ్రులు ఉన్నారు.



విద్యార్థినిని అభినందిస్తున్న ప్రతిమారాజ్, తదితరులు

ప్రభుత్వ వైద్య కళాశాల
విద్యార్థినికి బంగారు పతకం

నిజామాబాద్ అర్బన్, అక్టోబరు 22 (ఆంధ్రజ్యోతి): జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ మెడికల్ కళాశాలలో నాల్గవ సంవత్సరం చదువుతున్న వైద్య విద్యార్థిని ఎస్.లావన్య ఫిబ్రవరి 2024లో జరిగిన పరీక్షలో తెలంగాణ కేఎన్ఆర్ యూనివర్సిటీ ఆఫ్ హెల్త్ సైన్సెస్‌లో ఈఎన్‌టి సబ్జెక్టులో మొదటి స్థానాన్ని సాధించి బంగారు పతకాన్ని అందుకుంది. హైదరాబాద్‌లో జరిగిన సౌత్ జోన్ ఏవోఐ ఈఎన్‌టి సదస్సులో ఆమెకు ఈనెల 20న బంగారు పతకాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ ప్రతిమరాజ్, డాక్టర్ హరీష్ స్వామి, అసోసియేట్ ప్రొఫెసర్ కాత్యాయిని, తదితరులు అభినందించారు.

జోరుగా సీతాఫలాల విక్రయాలు

రామారెడ్డి, అక్టోబరు22 (ఆంధ్రజ్యోతి): వర్షాకాలం సీజన్‌లో సీతాఫలాలు విరివిగా లభిస్తున్నాయి. రామారెడ్డి మండల కేంద్రంతోపాటు పరిసర మండలాలు మాచారెడ్డి, గాంధారి, సదాశివనగర్, సిరికొండ, బీబీపేట్, రాంజంపేట్, బిక్కనూర్, తాడ్వాయి గ్రామాల్లో తండాల్లో సీతాఫలాలను అమ్మకాలు జోరుగా సాగుతున్నాయి. రామారెడ్డి మండల కేంద్రానికి 10కిలోమీటర్ల ఉన్న దూరంలో ఉన్న కామారెడ్డి జిల్లా కేంద్రానికి సీతాఫలాలు, కాయలను జోరుగా తరలిస్తున్నారు. సీతాఫలాలు ఇమ్యూనిటీ పెంచే గుణాలు, యాంటీ ఆక్సిడెంట్లు ఉంటాయని రామారెడ్డి ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు సురేష్ పేర్కొ న్నారు. ఫైబర్ ఎక్కువగా ఉండటంతో మలబద్ధకం సమస్యలను తగ్గిస్తుందన్నారు. డిప్రెషన్‌కు లోనవ్వకుండా చేయడమే కాకుండా హార్ట్ స్ట్రోక్, బ్రెయిన్ స్ట్రోక్, క్యాన్సర్ వ్యాధుల బారిన పడకుండా ఉంటామని వివరించారు.

యథేచ్ఛగా చెట్ల నరికివేత!

• జాతీయ రహదారి పక్కన ఏపుగా పెరిగిన చెట్లను నరికిన దుండగులు • పట్టీపట్టనట్లుగా వ్యవహరిస్తున్న ఫారెస్ట్ అధికారులు

జర దేఖో!!



భిక్కనూరు, అక్టోబరు 22 (ఆంధ్రజ్యోతి): పచ్చని చెట్లు ప్రగతికి మెట్లు, మొక్కలు పెంచుదాం, పర్యావరణాన్ని కాపాడుదాం ఇలాంటి నినాదాలు కాగితాలకే పరిమితమవుతున్నాయి. పర్యావరణ దినోత్సవం, వనమహోత్సవం వంటి కార్యక్రమాల సమయంలోనే చాలామందికి ప్రకృతిపై అపారప్రేమ పుట్టుకొస్తోంది. మిగిలిన రోజుల్లో నిబంధనలను ఉల్లంఘిస్తున్నారు. జిల్లాలో వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా నాటిన మొక్కలను, ఇతరితర ప్రాంతాల్లో, స్థలాల్లో ఏపుగా పెరిగిన చెట్లను ఇష్టానుసారంగా నరికేస్తున్నారు. కనీస అనుమతులు తీసుకోకుండా చట్టానికి తూట్లు పొడుస్తుండగా వాటిని అడ్డుకోవాల్సిన అటవీ అధికారులు కొందరు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. సొంతస్థలాల్లో పెరిగిన చెట్లను తొలగించడానికి అనుమతుల పేరుతో ఇబ్బందులకు గురిచేసే అధికారులు రూ.లక్షల ప్రజాధనాన్ని వెచ్చించి వనమహోత్సవం (తెలంగాణకు హరితహారం)లో భాగంగా నాటిన చెట్లను నరికివేస్తున్నా ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదన్న విమర్శలు వెలువెత్తుతున్నాయి.

• జాతీయ రహదారి పక్కనే చెట్ల నరికివేత

భిక్కనూరు మండలంలోని బస్వాపూర్ గ్రామ సమీపంలో జాతీయ రహదారికి ఆనుకుని గత తెలంగాణకు హరితహారం కార్యక్రమంలో భాగంగా గత ప్రభుత్వం హయాంలో వందల మొక్కలను రోడ్డుకు ఇరువైపులా అటవీశాఖ, గ్రామపంచాయతీల ఆధ్వర్యంలో వందల మొక్కలను నాటారు. ప్రస్తుతం ఆ మొక్కలు ఏపుగా పెరిగాయి. దీంతో రోడ్డుకు ఇరువైపులా పచ్చని చెట్లు కళకళలాడుతున్నాయి. కానీ గుర్తుతెలియని వారు గత మూడు నాలుగు రోజులుగా రాత్రి, తెల్లవారుజామున ఎవరు చూడని సమయంలో యథేచ్ఛగా చాలా చెట్లను నరికివేశారు. చెట్లపైన ఎలాంటి విద్యుత్ తీగలు లేకున్నా, చెట్లతో జాతీయరహదారిపై వాహనదారులకు ఎలాంటి ఇబ్బందులు లేకున్నా ఆ చెట్లను నరికివేయడం ఏమిటని ప్రకృతి ప్రేమికులు ప్రశ్ని స్తున్నారు. కాగా, గత కొన్నినెలల ముందు సైతం ఇలానే కొన్ని చెట్లను నరికివేయగా అవి ప్రస్తుతం ఎండిపోయాయి.

• పట్టనట్లుగా వ్యవహరిస్తున్న ఫారెస్ట్ అధికారులు

మండలంలోని బస్వాపూర్‌లో అటవీశాఖ అధికారులు ఈ జాతీయ రహదారి గుండా చాలెంజ్‌గా తీసుకుని చాలా మొక్కలను నాటారు. కానీ ప్రస్తుతం అవే చెట్లను దుండగులు నిబంధనలకు విరుద్ధంగా నరికివేస్తుంటే పట్టిప ట్టనట్లుగా వ్యవహరిస్తున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. నిత్యం ఈ రోడ్డుగుం డా వెళ్తున్న అటవీశాఖ అధికారులకు ఈ చెట్లు నరికివేసినట్లు కన్పించడం లేదా అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఇకనైనా అటవీ శాఖ అధికారులు చెట్లను నరికిన వారిని గుర్తించి వారిపై చర్యలు తీసుకోవడంతో పాటుగా మున్ముందు చెట్లను ఎవరూ నరికేయ కుండా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.



భిక్కనూరు మండలం బస్వాపూర్ సమీపంలో చెట్లు నరికివేసిన దృశ్యం

ఇప్పుడే గమనించాం.. చర్యలు తీసుకుంటాం.

• పద్మారావు, బీట్ ఆఫీసర్

బస్వాపూర్ వద్ద జాతీయ రహదారి పక్కన చెట్లను నరికివేసినట్లు ఇప్పుడే తమ దృష్టికి వచ్చింది. వెంటనే ఆ స్థలాన్ని పరిశీలించాం. దీ. పదుల సంఖ్యలో చెట్లను నరికినట్లు తెలుస్తోంది. ఈ విషయాన్ని తమ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లడం జరుగుతుంది. అనుమతి లేకుండా చెట్లను నరికి వారిని గుర్తించి చర్యలు తీసుకుంటాం.

చెట్లు నరికిన వారిపై చర్యలు తప్పవు

• ప్రమీల, అటవీశాఖ సెక్షన్ అధికారిణీ

ఇప్పటివరకు చెట్లు నరికివేసినట్లు తమ దృష్టికి రాలేదు. ఈ విషయంపై వెంటనే బస్వాపూర్ వద్ద చెట్లు నరికిన ప్రాంతాన్ని సందర్శిం చి బాధ్యులను గుర్తించి చర్యలు తీసుకుంటాం. ఎవరైనా నిబంధనలు అతిక్రమించి చెట్లను నరికితే చట్ట ప్రకారం చర్యలు తప్పవు. చెట్లను అ నుమతి లేకుండా నరికితే తమ దృష్టికి తీసుకురావాలి. సమాచారం ఇచ్చిన వారి పేర్లను గోప్యంగా ఉంచుతాం.

కేంద్రాలు ప్రారంభించాం..

(5వ పేజీ తరువాయి)

ఆంధ్రజ్యోతి: జిల్లాలో ఇప్పటి వరకు ఎంత ధాన్యం కొనుగోళ్లు చేపట్టారు?

డీఎం: జిల్లాలో ఇప్పటి వరకు 394 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాం. కానీ ఈ కేంద్రాల్లో ధాన్యం కొనుగోళ్లు చేపట్టలేదు. కొనుగోళ్లపై ప్రభుత్వం నుంచి ఆదేశాలు రావాల్సి ఉంది. ఆదేశాలు రాగానే కొనుగోలు చేపడుతాం.

ఆంధ్రజ్యోతి: కొనుగోలు కేంద్రాల్లో ఎలాంటి సౌకర్యాలు కల్పిస్తున్నారు?

డీఎం: కేంద్రాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నాం. రైతుల ధాన్యం వర్షానికి తడవకుండా టార్పాలిన్‌లు, ప్యాడీ క్లీనర్‌లను అందుబాటులో ఉంచాం. రైతులకు మంచి నీటి సౌకర్యాన్ని కల్పిస్తున్నాం. కేంద్రాల వద్ద ధాన్యం నింపేందుకు గన్నీ సమస్యలు లేకుండా చూస్తున్నాం. ఇప్పటికే 46 లక్షల గన్నీ బ్యాగులను కేంద్రాలకు తరలించాం.

ఆంధ్రజ్యోతి: ధాన్యం కొనుగోళ్లలో ఎలాంటి నిబంధనలు పాటించనున్నారు?

డీఎం: ప్రభుత్వ నిబంధనల ప్రకారం రైతులు కూడా నాణ్యమైన ధాన్యాన్ని కేంద్రానికి తరలించాలి. 17 శాతం తేమ ఉన్న ధాన్యాన్ని కొనుగోలు చేయనున్నాం. ధాన్యంలో తాళ్లు లేకుండా రైతులు చూసుకోవాలి. నాణ్యమైన ధాన్యానికి కేంద్రాల్లో మద్దతు ధర లభించనుంది.

ఆంధ్రజ్యోతి: కొనుగోలు చేసిన ధాన్యాన్ని మిల్లులకు తరలించేందుకు ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు?

డీఎం: రైతుల నుంచి ధాన్యాన్ని కొనుగోలు చేసి కేంద్రాల నుంచి రైస్‌మిల్లులకు తరలించేందుకు ట్రాన్స్‌పోర్ట్ సమస్య లేకుండా చర్యలు తీసుకున్నాం. పది సెక్టార్‌లుగా విభజించి ట్రాన్స్‌పోర్టు ఏర్పాటు చేయనున్నాం. ఇప్పటికే ట్రాన్స్‌పోర్ట్‌కు సంబంధించి టెండర్లు పూర్తయ్యాయి. రైతుల నుంచి కొనుగోలు చేసిన ధాన్యాన్ని బాయిల్డ్, రా మిల్లులకు కేటాయించనున్నాం.

కొనుగోళ్లు ఏవీ?

(5వ పేజీ తరువాయి)

మారిపోవడంతో కేంద్రాల్లోని ధాన్యాన్ని కాపాడుకునేందుకు రైతులు పరుగులు తీస్తున్నారు. కోతకు వచ్చిన పంట పొలాలు, గాలి దుమారానికి, వర్షానికి అడ్డం పడుతాయని రాశులు ఉన్న ధాన్యం తడుస్తుందేమోనని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎప్పుడు ఏ గాలి దుమారం వస్తుందోనని ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికే పంటను కోసి కల్లాలు, కేంద్రాల్లో ఆరబెడుతున్న రైతులు కుప్పలుగా పోసి పట్టాలు కప్పుకునేందుకు ఉరుకులు పరుగులు పెడుతున్నారు. కేంద్రాల్లో సరిపడ టార్పాలిన్‌లు అందుబాటులో లేకపోవడంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వర్షం కురిస్తే ధాన్యం తడిసిపోతుందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

కేంద్రాల వద్దనే ప్రాణాలు కోల్పోతున్న రైతులు

ఆరుగాలం కష్టపడి పండించిన పంటను అమ్ముకునేందుకు రైతులు నానా కష్టాలు పడుతున్నారు. కొనుగోలు కేంద్రాలు ప్రారంభమైనా కొనుగోళ్లు చేపట్టకపోవడంతో రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అకాల వర్షాలు కురుస్తుండడంతో పంటను కాపాడుకునేందుకు రైతులు తమ ప్రాణాలను పణంగా పెడుతున్నారు. పంటను కాపాడుకునే ప్రయత్నంలో రైతులు ప్రాణాలను కోల్పోవాల్సి వస్తోంది. జిల్లాలో గతంలో కొనుగోలు కేంద్రాల వద్ద కాపాల కాయలేక ఎండతాకిడికి, వాహనాల ప్రమాదాలకు పలువురు రైతులు మృతి చెందిన సంఘటనలు ఉన్నాయి. ఇలాంటి సంఘటనలు పునరావృతంకాకుండా అధికారులు చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత ఉంది. తాజాగా నాగిరెడ్డిపేట మండలంలోని బొల్లారం గ్రామంలో కొనుగోలు కేంద్రం వద్ద అకాల వర్షాలు కురువడంతో పిడుగుపాటుకు మంద వెంకటేష్(25) మృతి చెందాడు. మరో ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ధాన్యం కొనుగోలు వెనువెంటనే చేపట్టాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు.



మద్నూర్ కేజీబీవీలో భోజనం పరిశీలిస్తున్న డీఎల్‌పీవో నాగరాజు

విద్యార్థులకు నాణ్యమైన భోజనం ఇవ్వాలి

మద్నూర్, అక్టోబరు 22 (ఆంధ్రజ్యోతి) : బడి మానేసిన బాలికలకు ఉజ్వల భవిష్యత్తుకు కేజీబీవీలో నాణ్యమైన భోజనంతో పాటు విద్యా నైపుణ్యం శిక్షణ ఇవ్వాలని బాన్సువాడ డీఎల్‌పీవో నాగరాజు సంబంధిత ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులను ఆదేశించారు. మంగళవారం మద్నూర్ మండల కేంద్రంలోని కేజీబీవీ పాఠశాలలో విద్యార్థుల భోజనాన్ని ఆయన పరిశీలించారు. అనంతరం ఆయన విద్యార్థులతో మాట్లాడారు. కేజీబీవీలో చదువుతున్న విద్యార్థులకు మంచి భవిష్యత్తు ఉంటుందని బాగా చదువుకుని ఉన్నత స్థాయికి ఎదగాలని అన్నారు. చదువు పట్ల ఉన్న శ్రద్ధ ఆట పాటల్లో కూడా ఉండాలని ఆట పాటలతో మానసిక ఉల్లాసం కలుగుతుందని తెలిపారు. ఎక్కడో మారుమూల గ్రామంలో బడి మానేసిన ఆడ పిల్లలను బడిలో చేర్పించి వారికి కేజీబీవీ భవిష్యత్తు ఇస్తుందని అన్నారు. ఆయనతో పాటు మద్నూర్ గ్రామ పంచాయతీ కార్యదర్శి సందీప్, ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ పార్వతి, పీఈటీ నవనీత తదితరులు ఉన్నారు.

రహదారి పనులు పరిశీలించిన ఢిల్లీ అధికారి

బీర్కూర్, అక్టోబరు 22 (ఆంధ్రజ్యోతి): మండలంలోని తెలంగాణ తిరుమల దేవస్థానం నుంచి బస్వాపూర్ వరకు రహదారి నిర్మాణ పనులు కొనసాగుతున్నాయి. ఇదిలా ఉండగా మంగళవారం ఢిల్లీ నుంచి జాతీయ నాణ్యత ప్రమాణాల పర్యవేక్షణ అధికారి సుశీల్‌కుమార్ పండిత్ విచ్చేసి రహదారి నిర్మాణ పనులను పరిశీలించారు. టీటీడీ నుంచి మల్లాపూర్, బైరాపూర్ మీదుగా బస్వాపూర్ వరకు నూతనంగా రహదారి నిర్మాణానికి గత కొన్నాళ్ల క్రితం నిధులు మంజూరయ్యాయి. ఈ మేరకు 3.30 కోట్ల నిధులతో 6.4 కిలో మీటర్ల రహదారి నిర్మాణ పనులు చేపడుతున్నారు. అయితే రహదారి నిర్మాణ పనుల నాణ్యత ప్రమాణాలను యంత్ర పరికరాలతో అధికారులు పరిశీలించారు. ఢిల్లీ అధికారి సుశీల్‌కుమార్ పాండే వెంట పీఆర్ ఈఈ అంజనేయులు, డీఈ శారద, వర్క్ ఇన్‌స్పెక్టర్ ప్రసన్న కుమార్, శంకర్ తదితరులు ఉన్నారు.

రోడ్డుపై ధాన్యాన్ని ఆరబెట్టొద్దు : డీఎం

బాన్సువాడ టౌన్, అక్టోబరు 22 (ఆంధ్రజ్యోతి): రోడ్డు కిరువైపులా రైతులు ధాన్యాన్ని ఆరబెట్టొద్దని బాన్సువాడ ఆర్టీసీ డీఎం సరితాదేవి రైతులకు సూచించారు. రెండు వైపులా కాకుండా ఒకవైపు వేసినట్లయితే రాకపోకలకు వీలుగా ఉంటుందని, రైతులు సహకరించాలని ఆమె కోరారు.

పిడుగు పడి కుమారుడి మృతి

- తండ్రికి, మరో మహిళకు గాయాలు
- బొల్లారం వరి ధాన్యం కొనుగోలు కేంద్రం వద్ద ఘటన

నాగిరెడ్డిపేట, అక్టోబరు 22 (ఆంధ్రజ్యోతి): వరి ధాన్యం కొనుగోలు కేంద్రం వద్ద చెట్టుపై పిడుగు పడి రైతు కుటుంబానికి చెందిన కుమారుడు మంద వెంకటేష్(25) మృతి చెందగా, తండ్రి మంద నాగభూషణం తీవ్రంగా గాయపడ్డాడు. ఈ పిడుగు పాటు తాకిడికి మరో మహిళా రైతు ధ్యాన బోయిన కాశవ్వ గాయపడిన సంఘటన నాగిరెడ్డిపేట మండలంలోని బొల్లారం గ్రామంలో మంగళవారం మధ్యాహ్నం చోటు చేసుకుంది. ఈ సంఘటనకు సంబంధించి స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. నాగిరెడ్డిపేట మండలంలోని బొల్లారం గ్రామంలో మంగళవారం మధ్యాహ్నం ఉరుములతో కూడిన భారీ వర్షం కురిసింది. బొల్లారం గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రం వద్ద చెట్టుపైన పిడుగు పడటంతో, వర్షానికి చెట్టు కింద నిలుచున్న మంద వెంకటేష్ మృతి చెందాడు. వెంకటి తండ్రి మంద నాగభూషణం తీవ్రంగా గాయపడ్డాడు. చెట్టు పరిసరాల్లో ఉన్న మరో మహిళ ధ్యాన బోయిన కాశవ్వ గాయపడ్డారు. మంద నాగభూషణంకు గ్రామంలో సుమారు రెండున్నర ఎకరాల సాగు భూమి ఉండగా అందులో వరి పంటను సాగు చేశాడు. వరి పంటను ఇటీవల కోసి గ్రామంలోని ధాన్యం కొనుగోలు కేంద్రానికి తరలించారు. కొనుగోలు కేంద్రం వద్ద ధాన్యాన్ని ఆరబెట్టేందుకు కొడుకు మంద వెంకటితో కలిసి వచ్చి ధాన్యాన్ని ఆరబెట్టారు. మధ్యాహ్నం అకాల వర్షం కురవడంతో



మృతి చెందిన మంద వెంకటేష్





చికిత్స పొందుతున్న నాగభూషణం, కాశవ్వ

ధాన్యం కుప్పపైన టార్పాలీన్లు కప్పి, వర్షం కురుస్తుండటంతో కొనుగోలు కేంద్రం పక్కనే ఉన్న చెట్టు కిందికి వెళ్లి తండ్రి కొడుకులు కూర్చున్నారు. వీరు కూర్చున్న చెట్టుపైన పిడుగు పడి కుమారుడు మంద వెంకటేష్ మృతి చెందగా, తండ్రి మంద నాగభూషణం తీవ్రంగా గాయపడ్డాడు. ఈ పిడుగు పాటు వల్ల చెట్టు దగ్గర ఉన్న ధ్యాన బోయిన కాశవ్వ గాయపడింది. తీవ్రంగా గాయపడిన నాగభూషణం ధ్యాన బోయిన కాశవ్వలు ఎల్లారెడ్డి ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. మృతి చెందిన వెంకటేష్‌కు నెలల క్రితమే వివాహం జరిగినట్లు, భార్య రమ్య ప్రస్తుతం ఆరు నెలల గర్భవతిగా ఉన్నట్లు స్థానికులు తెలిపారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు స్థానిక పోలీసులు కేసులు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. సంఘటన తెలుసుకున్న స్థానిక మాజీ జడ్పీటీసీ మనోహర్‌రెడ్డి, మాజీ ఎంపీపీ రాజ్‌దాస్ మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించారు.

బాన్సువాడ బంద్ విజయవంతం

బాన్సువాడటౌన్ , అక్టోబరు 22 (ఆంధ్రజ్యోతి) : దేవాలయాలపై జరుగుతున్న దాడులను నిరసిస్తూ హిందూ సంఘాల ఆధ్వర్యంలో మంగళవారం తలపెట్టిన బాన్సువాడ బంద్ విజయవంతమైంది. ఉదయం నుంచి సాయంత్రం వరకు వ్యాపారులు తమతమ దుకాణాలు స్వచ్ఛందంగా మూసి ఉంచారు. అంతేకాకుండా పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ పట్టణ ప్రధాన రహదారుల గుండా సాగింది. దారి పొడవునా జైశ్రీరాం నినాదాలతో పట్టణమంతా హోరెత్తిపోయింది. ఈ సందర్భంగా పలువురు హిందూ సంఘాల నాయకులు మాట్లాడుతూ హిందువుల మనోభావాలు దెబ్బతీసేలా మాట్లాడినా , హిందూ దేవాలయాల జోలికి వస్తే సహించేది లేదని తీవ్రంగా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో హిందూ సంఘాల నాయకులు , ప్రజలు తదితరులున్నారు.



బాన్సువాడ పట్టణంలో మూసి ఉంచిన దుకాణాలు

● హిందూ సంఘాల పిలుపు మేరకు మద్నూర్‌లో బంద్

మద్నూర్: హిందూ దేవతల విగ్రహా లను ధ్వంసం చేయడాన్ని నిరసిస్తూ మద్నూర్ మండల కేంద్రంలో హిందూ సంఘాల పిలుపు మేరకు స్వచ్ఛందంగా వ్యాపార సంస్థలను మూసివేసి వ్యాపారస్తులు, గ్రామస్తులు నిరసన వ్యక్తంచేశారు. అనంతరం పాత బస్టాండ్ వద్ద రహదారిపై ధర్నా నిర్వహించి నిందితుడి దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఇటీవల సికింద్రాబాద్‌లోని ముత్యాలమ్మ దేవాలయంలో మరో వర్గానికి చెందిన వ్యక్తి విగ్రహాన్ని తన్నడం ధ్వంసం చేయడం చాలా బాధాకరమైన విషయం. ఆ వ్యక్తిపై తెలంగాణ ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకుని అతడికి కఠిన శిక్ష పడేలా చూడాలని మద్నూర్ హిందూ సంఘాలనాయకులు డిమాండ్ చేశారు.

● పిట్లంలో బంద్ సక్సెస్

పిట్లం: విశ్వహిందుపరిషత్, భజరంగ్‌దళ్ ఆధ్వర్యంలో మంగళవారం వ్యాపారసముదాయాల స్వచ్ఛందంగా బంద్ పాటించారు.అనంతరం అంబేద్కర్ చౌరస్తా వద్ద నిరసన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ హిందూ దేవదేతల విగ్రహాలను ధ్వంసం చేయటం ద్వారా హిందు సంస్కృతిని, హిందు ధర్మాన్ని నాశనం చేయాలనే దుర్మార్గపు చర్యలను ఖండిస్తూ హిందువుల మనోభావాలను దెబ్బతిసే విదంగా వ్యవహరిస్తున్న దానికి ఖండిస్తు నిరసనగా పిట్లంలో స్వచ్ఛందగా బంద్‌కు ప్రతీ ఒక్కరు ఐక్యమత్తంగా పాల్గొనడం జరిగిందన్నారు. మరొకసారి ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా సనాతన హిందు ధర్మం అని అన్నారు.స్వచ్ఛందగా వ్యాపారస్తులు దుకాణాలు బంద్ పాటించారు.ఈకార్యక్రమంలోఏబీవీపీ, భజరంగ్‌దళ్,సభ్యులు పాల్గొన్నారు.

● వాజీద్‌నగర్ బంద్ ప్రశాంతం

బిచ్కుంద: మండలంలోని వాజీద్‌నగర్ గ్రామంలో హిందూ దేవాలయాలలో విగ్రహా ధ్వంసం చేయడాన్ని నిరసిస్తు హిందూ సంఘాల ఆధ్వర్యంలో బంద్ నిర్వహించారు.ఈ సందర్భంగా వ్యాపార సముదాయాలు ఇతర వ్యాపారులు స్వచ్ఛందంగా బందులో పాల్గొని మద్దతు నిచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతదేశంలో హిందువుల మనోభావాలు దెబ్బతీసేందుకే హిందూ దేవాలయాలు విగ్రహాలను ధ్వంసంచేస్తు అల్లర్లు సృష్టించేందుకు పాల్పడుతున్నట్లు తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ యంత్రాంగాలు విగ్రహా ధ్వంసానికి పాల్పడిన వారిని గుర్తించి వెంటనే శిక్షించకుంటే హిందువులందరు ఐక్యమత్యం,దర్నాలు చేపడతామని అన్నారు. ఈ కార్యక్రమంలో వాజిద్‌నగర్ గ్రామ హిందూ సంఘాల సభ్యులు,ప్రజలు,వ్యాపారస్తులు తదితరులు పాల్గొన్నారు.

నల్లబ్యాడ్జీలు ధరించి ఉపాధ్యాయుల నిరసన

బాన్సువాడటౌన్ , అక్టోబరు 22 (ఆంధ్రజ్యోతి) : తపస్ రాష్ట్ర శాఖ పిలుపు మేరకు మంగళవారం బాన్సువాడ బాలుర ఉన్నత పాఠశాలలో భోజన విరామ సమయంలో ఉపాధ్యాయులు నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా తపస్ బాధ్యులు మాట్లాడుతూ ప్రభుత్వం పెండింగ్‌లో ఉన్న 5 డీఏలను వెంటనే ఇవ్వాలని , పీఆర్‌సీని అమలు చేయాలని , పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తపస్ మండల అధ్యక్షుడు నరసింహాచారి , రాష్ట్ర బాధ్యులు రవీంద్రనాథ్ ఆర్య , వేద్ ప్రకాశ్ , ప్రసాద్ , తదితరులున్నారు.

బీర్కూర్: తపస్ రాష్ట్ర శాఖ పిలుపు మేరకు మంగళవారం బీర్కూర్ మండల కేంద్రంలో తపస్‌కు చెందిన ఉపాధ్యాయులు నల్ల బ్యాడ్జీలు ధరించి తమ నిరసనను వ్యక్తం చేశారు. పెండింగ్‌లో ఉన్న ఐదు డీఏలు వెంటనే అందించాలన్నారు. పీఆర్‌సీ విధానాన్ని వెంటనే అమలు చేయాలని, పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తపస్ ఉపాధ్యాయ సంఘం నాయకులు సంతు, శోభన్‌బాబు, సత్య నారా యణ, వినోద్, శ్రీనివాస్, సంజీవరెడ్డి, పాల్గొన్నారు.

మద్నూర్: మద్నూర్ మండల కేంద్రంలో ఉపాధ్యాయులు భోజన విరామ సమయంలోతమ డిమాండ్ల సాధన కోసం నల్ల బ్యాడ్జీలను ధరించి నిరసన తెలిపారు. తపస్ (టీపీయూఎస్) పిలుపు మేరకు ఉమ్మడి మద్నూర్ మండలంలోని ఆయా ప్రభుత్వ పాఠశాలలో మండల తపస్ శాఖ ఆధ్వర్యంలో తమ డిమాండ్‌ల సాధన కోసం నిరసన తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం పెండింగ్‌లో ఉన్న ఐదు డీఏలు ఇవ్వాలని, పీఆర్‌సీ ప్రకటించాలని, 317 జీవో బాధిత ఉపాధ్యాయులకు వారి జిల్లాలకు పంపాలని, సమగ్ర శిక్ష ఉద్యోగులకు టైం స్కేల్ ఇవ్వాలని డిమాండ్‌చేస్తూ భోజన విరామ సమయంలో నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో తపస్ జిల్లా ఉపాధ్యక్షులు రచ్చ శివకాంత్, జిల్లా కార్యదర్శి గోజే సంజయ్, మద్నూర్ మండల అధ్యక్షుడు పండరినాథ్, ప్రధాన కార్యదర్శి అజిత్, ప్రధానోపాధ్యాయులు మల్లేశం, ఉపాధ్యాయులు ఫాహీన్ బేగం, షహీన్ ఫాతిమా, బుతుల్ ఫాతిమా, నవీద్ పాల్గొన్నారు.



పాఠశాలలో నిరసన తెలుపుతున్న ఉపాధ్యాయులు

లింగంపేట: లింగంపేట మండలంలోని వివిధ ప్రభుత్వ పాఠశాలల్లోని ఉపాధ్యాయులు ప్రభుత్వం హామీలు ఇచ్చి 10నెలలు దాటినా ఇంతవరకు డీఏ, పీఆర్‌తో పాటు తమ సమస్యలు పరిష్కరించలేదని మంగళవారం నల్లబ్యాడ్జీలతో నిరసన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఉద్యోగులకు పెండింగ్ బిల్లులు, డీఏలు, పీఆర్‌సీ అమలుతో పాటు సమస్యలు పరిష్కరిస్తామని చెప్పి పదినెలలు దాటినా ఇంతవరకు ఎలాంటి చర్యలు చేపట్టకపోవడంతో పట్ల ఉపాధ్యాయులు తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేసున్నారు. ఈనెల 28న తహసీల్దార్‌లకు వినతి పత్రం, నవంబర్ 5న కలెక్టరేట్‌ల వద్ద ధర్నా నిర్వహిస్తామని తెలియజేశారు.

బీర్కూర్‌లో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో రాస్తారోకో

బీర్కూర్, అక్టోబరు 22 (ఆంధ్రజ్యోతి): ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు కాంగ్రెస్ ప్రభుత్వం రైతు భరోసా పథకాన్ని వెంటనే అమలు చేయాలని బీఆర్ఎస్ నాయకులు డిమాండ్ చేశారు. మంగళవారం మండల కేంద్రంలోని కామప్ప చౌరస్తాలో నాయకులు చేరుకుని ప్రధాన రహదారిపై బైఠాయించి ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ ఇచ్చిన హామీ మేరకు తక్షణమే రైతు భరోసా అమలు చేయాలని రైతు భరోసా పథకం కోసం రైతన్నలు ఎదురు చూస్తున్నారని అన్నారు. పంట సాగు కోసం గత ప్రభుత్వం రైతు బంధు పథకం కింద ఎకరాకు రూ.10 వేలు రెండు విడతల్లో అందించిందన్నారు. రైతు భరోసాగా పేరు మార్చి పంట పెట్టుబడి సాయంగా (కరీఫ్, రబీ సీజన్‌లో) ఎకరాకు రూ.15 వేలు ఇస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చి మోసం చేసిందని విమర్శించారు.అమలు చేసి రైతుల బ్యాంకు ఖాతాలలో డబ్బులు జమ చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.



రాస్తారోకో చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

మత్స్యకారులు ఆర్థికంగా ఎదగాలి

● ఎమ్మెల్యే కాటిపల్లి వెంకట రమణారెడ్డి



జంగంపల్లి చెరువులో చేపలు వదులుతున్న దృశ్యం

భిక్కనూరు, అక్టోబరు 22(ఆంధ్రజ్యోతి): మత్స్యకారులు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా ఎదగాలని కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణారెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని జంగంపల్లి గ్రామ పెద్ద చెరువులో రాయితీ చేపపిల్లలను పంపిణీ చేసి చేప పిల్లలను మత్స్యశాఖ అధికారులు, మత్స్యకారులతో కలిసి పెద్ద చెరువులో చేపలను వదిలారు. ముందుగా గంగమ్మకు ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ చేప పిల్లలు పెరిగి మత్స్యకారులకు ఎంతో ఉపాధి కలుగుతుందన్నారు. అనంతరం గ్రామ మత్స్యకారులు ఎమ్మెల్యేను సన్మానించారు. ఈ కార్యక్రమంలో మత్స్య శాఖ జిల్లా అధికారి శ్రీపతి, మండల ప్రత్యేక అధికారిణీ రజిత, తహసీల్దార్ శివప్రసాద్, ఎంపీడీవో రాజ్‌కిరణ్‌రెడ్డి, అధికారులు దేవిసింగ్, జైరామ్, దశరథం, గ్రామమత్స్యకారులు, తదితరులు పాల్గొన్నారు.

ఇద్దరు పిల్లలతో సహా మహిళ అదృశ్యం

దోమకొండ, అక్టోబరు 22(ఆంధ్రజ్యోతి):మండలంలోని అంచనూర్ గ్రామానికి చెందిన ఒక మహిళ ఇద్దరు పిల్లలతో కలసి అదృశ్యమైనట్లు దోమకొండ ఎస్సై డి. ఆంజనేయులు మంగళవారం తెలిపారు.ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం..అంచనూర్ గ్రామానికి చెందిన గెరిగంటి స్రవంతి (32)ఇంట్లో ఎవరు లేని సమయంలో పాఠశాల నుంచి ఆమె యొక్క ఇద్దరు కుమారులు రిషి వర్ధన్, సాయి వర్ధన్‌లను తనతో పాటుగా తీసుకుని వెళ్లినట్లు తెలిపారు. ఆమె భర్త రాజు వారి ఆచూకీ గురించి అతని బంధువులు, స్నేహితుల ఇళ్లలో వెతికిన లభ్యం కాకపోవడంతో పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు ఎస్సై వివరించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టినట్లు ఆయన తెలిపారు.

పేకాట రాయుళ్ల అరెస్టు

బిచ్కుంద,అక్టోబరు 22(ఆంధ్రజ్యోతి): మండలంలోని కందరపల్లి గ్రామశివారులోని కందిచేనులో పేకాడుతున్న తొమ్మిదిమందిని అరెస్టుచేసినట్లు ఎస్ఐ మోహన్‌రెడ్డి తెలిపారు. వారివద్ద నుంచి రూ.18840,ఐదు బైకులు స్వాధీన పరుచుకుని కేసు నమోదుచేసినట్లు తెలిపారు. ఎక్కడైన పేకాట ఆడినట్లయితే సమాచారం ఇవ్వాలని వివరాలు గోప్యంగా ఉంచుతామని తెలిపారు.

చెరువులో పడి వృద్ధురాలి మృతి

భిక్కనూరు, అక్టోబరు 22(ఆంధ్రజ్యోతి): భిక్కనూరు మండలకేంద్రంలోని చెరువులో ప్రమాదవశాత్తు పడి వృద్దురాలు మృతిచెందినట్లు భిక్కనూరు ఎస్సై సాయికుమార్ మంగళవారం తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని తిప్పాపూర్ గ్రామానికి చెందిన జోర్రిగల దుర్గవ్వ(65)కు గత కొంతకాలంగా మతిస్థిమితం సరిగ్గా ఉండటం లేదు. ఉదయం ఇంట్లో ఎవరికి చెప్పకుండా భిక్కనూరు వచ్చి బహిర్భూమి కోసం బస్టాండ్ సమీపంలోని బొబ్బిలి చెరువు వద్దకు వెళ్లగా కాలుజారీ ప్రమాదవశాత్తు చెరువులో మునిగి మృతిచెందినట్లు తెలిపారు. మృతురాలి భర్త మల్లయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని మృతదేహన్ని పోస్టుమార్టం నిమిత్తం కామారెడ్డి ఏరియా ఆసుపత్రికి తరలించినట్లు ఎస్సై తెలిపారు.

కుక్కల దాడిలో మృతి చెందిన మేకలు

దోమకొండ, అక్టోబరు 22(ఆంధ్రజ్యోతి):మండల కేంద్రానికి చెందిన ఎర్రని దత్తయ్యకు చెందిన 12 మేకలపై మంగళవారం మధ్యాహ్నం కుక్కలు దాడి చేయడంతో అవి మృతి చెందాయి. దత్తయ్య మేకలను మేపుతూ జీవనం సాగిస్తున్నట్లు గ్రామస్తులు తెలిపారు. ప్రభుత్వం ఆర్థికసాయం అందజేసి అతడిని ఆదుకోవాలని గ్రామస్తులు కోరారు.

మద్యం దుకాణాల్లో తనిఖీలు

దోమకొండ, అక్టోబరు 22 (ఆంధ్రజ్యోతి):మండల కేంద్రంలోని రెండు వైన్స్‌లలో మంగళవారం ఆకస్మిక తనిఖీలు చేసినట్లు అబ్కారీ సీఐ మదుసుధన్‌రావు తెలిపారు. సాయివైన్స్, నవదుర్గ వైన్స్‌లలో ఆకస్మికంగా తనిఖీలు చేసి, వైన్స్ లిక్కర్ స్టాక్, పర్మిట్ రూమ్, పరిసరాలు లైసెన్స్ రూల్స్‌కి అనుగుణంగా ఉన్నాయా లేదో అని పరిశీలించారు. అనంతరం సీఐ మాట్లాడుతూ వైన్ యాజమానులు ట్రేడ్ లైసెన్స్ సంబంధిత అధికారులచే పొందినట్లు తెలిపారు. అలాగే దోమకొండ కల్లు దుకాణంలో తనఖీలు నిర్వహించి కల్లు నమూనాలను సేకరించి కేసు నమోదు చేసి తదుపరి ల్యాబ్‌కి పంపుతామని తెలిపారు. కార్యక్రమంలో ఎస్సై సుదర్శన్, ఈసీలు జీవన్, శరత్, స్వాతి, మహేశ్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు పరామర్శ

దోమకొండ, (బీబీపేట) అక్టోబరు (ఆంధ్రజ్యోతి):బీబీపేట మండలంలోని మాల్కాపూర్ గ్రామ మాజీ ఎంపీటీసీ అశీగారి సుజాత, శ్రీనివాస్ చిన్న కుమారుడు మనోజ్‌గౌడ్ ఇటీవల మరణించడంతో వారి కుటుంబ సభ్యులను మంగళవారం మాజీ, ఎంమ్మెల్యే, ప్రభుత్వ విప్ గంప గోవర్ధన్ పరామర్శించారు. కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని కల్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీ వైస్ చైర్మన్ పరికి ప్రేమ్ కుమార్, మాజీ ఎంపీపీ పశులాది బాలమణి, నాయకులు, కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

భిక్కనూరు: భిక్కనూరు మండలంలోని బంజర్ల గ్రామానికి చెందిన మైదంపల్లి విష్ణు ఇటీవల మృతిచెందగా మంగళవారం మృతుడి కుటుంబాన్ని కామారెడ్డి మాజీ ఎమ్మెల్యే గంపగోవర్దన్ పరామర్శించారు. ఈ సందర్భంగా మృతుడి తండ్రి మైదంపల్లి శ్రీనివాస్, తాతయ్య బీఆర్ఎస్ సీనియర్ నాయకులు రామారావుతో పాటుగా కుటుంబసభ్యులను ఓదార్చి విష్ణు మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ మృతుడి కుటుంబానికి అండగా ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

లబ్ధిదారుల ఇంటికి వెళ్లి చెక్కుల పంపిణీ

ఎల్లారెడ్డి,అక్టోబరు 22 (ఆంధ్రజ్యోతి):ఎల్లారెడ్డి మండలంలోని లక్మాపూర్, కల్యాణి, అడవి లింగాల గ్రామాల్లో మంగళవారం కల్యాణ్ లక్ష్మీ, షాదీ ముబారక్ చెక్కులను లబ్దిదారులకు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కురుమ సాయిబాబా ఆధ్వర్యంలో చెక్కులను లబ్దిదారుల ఇంటికి వెళ్లి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్, జడ్పీటీసీ ఉషాగౌడ్, సామెల్, మాజీ సర్పంచ్ ప్రతాప్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు పోలీసు నాగరాజు, మాజీ సొసైటీ చైర్మన్ సాయిలు, సంజీవ్‌రెడ్డితో పాటు గ్రామ కమిటీ అధ్యక్షుడు తదితరులు పాల్గొన్నారు.

గ్రంథాలయ జిల్లా చైర్మన్‌కు సన్మానం

భిక్కనూరు, అక్టోబరు 22(ఆంధ్రజ్యోతి): గ్రంథాలయ సంస్థ జిల్లా చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన మండలంలోని రామేశ్వర్‌పల్లి గ్రామానికి చెందిన మద్ది చంద్రకాంత్‌రెడ్డిని మంగళవారం రాష్ట్ర మార్క్‌ఫెడ్ చైర్మన్ మార గంగారెడ్డి శాలువతో సన్మానించి జ్ఞాపికను అందజేశారు. ఈ సందర్భంగా మార గంగారెడ్డి మాట్లాడుతూ పార్టీకోసం అహర్నిశలు కష్టపడ్డా వారికి తప్ప కుండా గుర్తింపు ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు తదితరులు పాల్గొన్నారు.

అటవీ భూమి సర్వే

గాంధారి, అక్టోబరు 22(ఆంధ్రజ్యోతి): గాంధారి మండలంలోని గౌరారం గ్రామంలో మంగళవారం సర్వే నిర్వహించారు.గౌరారం గ్రామంలో గత కొద్దిరోజులుగా గ్రామస్థులు అటవీభూములు కాపాడాలని కలెక్టర్, జిల్లా అధికారులకు వినతి పత్రం అందించడంతో రెవెన్యూ,ఫారెస్ట్ అధికారులు జాయింట్ సర్వే నిర్వహించారు.

కుమురం భీంకు ఘన నివాళి

కామారెడ్డిటౌన్,అక్టోబరు 22(ఆంధ్రజ్యోతి): భారతీయ జనతా గిరిజన మోర్చా ఆధ్వర్యంలో మంగళవారం బీజేపీ జిల్లా కార్యాలయంలో కొమురం భీమ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గిరిజన మోర్చా జిల్లా అధ్యక్షుడు నవీన్ నాయక్ మాట్లాడుతూ ఆదివాసీల హక్కుల కోసం అలుపెరగని పోరాటం చేసి అమరుడైన గిరిజనుల ఆరాధ్యదైవం కొమురం భీమ్ అని ఆ మహనీయుని ప్రతి గిరిజన బిడ్డ మరువవడని అన్నారు. కొమురం భీమ్ నిజాంప్రభుత్వానికి వ్యతిరేకంగా గొరిల్లా శైలిలో పోరాడాడు. ఇతను అడవిని జీవనోపాధిగా చేసుకొని అన్నిరకాల నిజాం అధికారులను తోసి పుచ్చాడని,అతను నిజాం నవాబ్ సైనికులకు వ్యతిరేకంగా ఆయుధాలు తీసుకున్నాడని, పశువుల కాపర్లపై విధించిన సుంకానికి వ్యతిరేకంగా ఆయుధాలు తీసుకున్నాడని, పశువుల కాపర్లపై విధించిన సుంకానికి వ్యతిరేకంగా,తమ భూమిలో తమదే అధికారం అని జల్‌జంగల్, జమీన్ అనే నినాదంతో ఉద్యమించి వీరమరణం పొందాడని గుర్తుచేశాడని అన్నారు.ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా కార్యదర్శి నరేందర్‌రెడ్డి, గిరిజన మోర్చా నాయకులు రవి, బాలు,రంజిత్ తదితరులు పాల్గొన్నారు.



కొమురం భీమ్ చిత్రపటం వద్ద నివాళ్లు అర్పిస్తున్న బీజేపీ నాయకులు